ఇదే మా నైజం...

# ప్రజా నిజం

మంచిమాట
అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే- అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

హైదరాబాద్ , భద్రాద్రి కొత్తగూడెం సంపుటి : 05 సంచిక : 51 మంగళవారం 27-10-2026 పేజీలు 8 వెల 3/- PRGI, No TELTEL/2022/82022

Hyderabad, Bhadradri Kothagudem, volume : 5, Issue : 51, TUESDAY 27-10-2026, PAGES - 8, RS - 5, EDITOR : Jubair Ahmad Mohammad PRGI, No TELTEL/2022/82022


## ప్రధాని తండ్రిని ఉద్దేశించి ఖర్గే
# వివాదాస్పద వ్యాఖ్యలు

- ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు
- తీవ్రంగా ఖండించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు
- అధికారానికి దూరమవడంతో కాంగ్రెస్‌లో అసహనం అని వ్యాఖ్య



**హైదరాబాద్ :** ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత ఇంత దిగజారుడు భాష మాట్లాడటం అత్యంత విచారకరమని అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు... గత పన్నెండున్నర ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉండటంతో కాంగ్రెస్ నేతల్లో తీవ్రమైన అసహనం కనిపిస్తోందని విమర్శించారు. ఆ నిరాశా నిస్పృహల నుంచే మోదీ తండ్రిని కూడా నిందిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఖర్గే మాట్లాడిన సభలో వేదికపై ఉన్న నేతల కంటే కింద ఉన్న ప్రేక్షకులు చాలా తక్కువగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీహార్‌లోని పాట్నాలో నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తుండగా... ఓ వ్యక్తి మోదీ ఓడిపోరంటూ నినాదాలు చేశారు. దీనికి స్పందించిన ఖర్గే.. 'మోదీ కా బాప్ భీ జాయేగా' (మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ వ్యాఖ్యానించారు.

# ప్రతికూల ప్రభావం లేకపోతే ఓకే
## - తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్ర సీఎం సానుకూలం!



- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై ముంబయిలో చర్చలు జరిగాయి.
- 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి అంగీకారం తెలపాలని సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్రను కోరారు.

**హైదరాబాద్ :** తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన అంశంపై ముంబయి వేదికగా తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశం జరిగింది. తెలంగాణ నీటి అవసరాలు, వెనుకబడిన ప్రాంత అభివృద్ధి, గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రను కోరారు. తమ రాష్ట్రంపై ప్రతికూల ప్రభావం లేకపోతే తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి గతంలో కుదిరిన ఒప్పందాన్ని పునఃపరిశీలించేందుకు తమకు అభ్యంతరం లేదని, తెలంగాణ నీటి అవసరాలకు సహకరిస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు.

# 'క్రిమినల్స్ నడిపే పార్టీ బీజేపీ'



**న్యూ ఢిల్లీ :** పరువు నష్టం కేసులో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఊరట లభించడంతో బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది కాంగ్రెస్. బీజేపీని నేరస్థులు నడిపే పార్టీగా అభివర్ణించింది. గాంధేయ మార్గంలో పోరాడి, ప్రేమ, కరుణ, పట్టుదలతో బీజేపీని ఓడిస్తామని పేర్కొంది. బీజేపీ నేత అమిత్ షాపై 2018లో చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఆయనపై నమోదైన పరువు నష్టం కేసులో ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ ప్రత్యేక ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు నిర్దోషిగా సోమవారం ఉదయం ప్రకటించగా, ఆ తీర్పును కాంగ్రెస్ స్వాగతించింది. నిజం గెలిచిందని పేర్కొంది.

# 'నేను చస్తేనే బిల్లులు ఇస్తారా?'
## సొంత ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫైర్!

- సొంత ప్రభుత్వంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అసంతృప్తి
- పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్
- 30 వేల మందితో దీక్షకు సిద్ధమని ప్రకటన



**హైదరాబాద్** తెలంగాణలో సొంత ప్రభుత్వంపైనే కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. తననియోజకవర్గంలో పూర్తయిన అభివృద్ధి పనులకు బిల్లులు విడుదల చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను చస్తే గానీ బిల్లులు చెల్లించరా? అంటూప్రశ్నించారు. అవసరమైతే 30 వేల మందితో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతాననిహెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన అనిరుధ్‌రెడ్డి సోమవారం రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ, గుండ్లపొట్లపల్లి సహా పలు గ్రామాల్లో పర్యటించారు. స్థానికుల సమస్యలను తెలుసుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు.

## జ్ఞానేశ్ కుమార్ కోసం మోదీ సర్కార్ అన్ని రకాల
# ఎత్తుగడలు వేస్తోంది



**న్యూ ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ మరోసారి విమర్శలు గుప్పించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని రకాల మార్గాలను ఉపయోగిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఓటు చోరీకి సంబంధించి అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయని ఖర్గే అన్నారు. అయినప్పటికీ జ్ఞానేశ్ కుమార్‌కు రక్షణ కల్పించేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్ వివరాలను సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద కోరితే, ఎన్నికల సంఘం వాణిజ్య రహస్యాలు అనే కారణంతో సమాధానం ఇవ్వడానికి నిరాకరించిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పారదర్శకత అవసరమని డిమాండ్ చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో 16.18 లక్షల ఫామ్-6 దరఖాస్తులకు సంబంధించిన వివరాలను బహిరంగంగా వెల్లడించలేదని ఆరోపించారు. పిలిభిత్ జిల్లాలో 10,470 మంది ఓటర్ల రికార్డుల్లో అవకతవకలు గుర్తించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8 దరఖాస్తులపై విచారణకు ఆదేశించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.

## బీఆర్ఎస్ సత్యదూరమైన
# ఆరోపణలు చేస్తోంది

- రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ విమర్శలు చేస్తోందని చామల ఆరోపణ
- రాష్ట్ర ప్రజలపై బీఆర్ఎస్ నేతలకు ప్రేమ లేదని విమర్శ
- ఎల్ నినో ప్రభావంపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం



**హైదరాబాద్ :** తెలంగాణలో నెలకొన్న కరవు పరిస్థితులపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కేవలం రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ నేతలు సత్యదూరమైన విమర్శలు చేస్తున్నారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రజలపై బీఆర్ఎస్ నేతలకు ప్రేమ లేదని, కేవలం రాజకీయాలే వారికి ముఖ్యమని ఆయన విమర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో కరవు రావాలని బీఆర్ఎస్ నేతలు కోరుకుంటున్నారని, అందుకోసం ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంగితం లేకుండా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. మరోవైపు, రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 28వ తేదీన అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది.

# హైదరాబాద్‌లో డ్రగ్స్‌పై ఈగల్ ఫోర్స్ ఉక్కుపాదం

**హైదరాబాద్, అక్టోబరు 26 :** హైదరాబాద్‌లో గంజాయి విక్రయాలపై ఈగల్ ఫోర్స్ అధికారులు



(సోమవారం) ఆకస్మిక దాడులు జరిపారు. ఈ తనిఖీల్లో ఎల్‌బీఎస్ నగర్‌లో ఇంటి నుంచే గంజాయి విక్రయిస్తున్న 75 ఏళ్ల షేక్ జాతెన్ బీని అరెస్ట్ చేశారు. నిందితురాలి ఇంట్లో 41 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆమె దగ్గరి నుంచి మొత్తం 179.1 గ్రాముల గంజాయిని సీజ్ చేశారు. ఈ ఆపరేషన్‌లో 70 మంది గంజాయి వినియోగదారులను గుర్తించారు. 66 మందికి వైద్య పరీక్షలు జరపగా.. ఈ పరీక్షల్లో డ్రగ్స్ తీసుకున్నట్లుగా పాజిటివ్‌గా నిర్ధారించారు.గంజాయి వినియోగదారుల్లో ముగ్గురు బాలురని, మరో 65 మందిని పునరావాస కేంద్రాలకు ఈగల్ అధికారులు తరలించారు.

## హైదరాబాద్‌లో అమిత్ షా
# పాదయాత్ర.



**హైదరాబాద్, అక్టోబరు 26 :** తెలంగాణలో ఓట్ల తొలగింపు అంశంపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ పోరు మరింత వేడెక్కుతోంది. నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించనున్న 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి మరుసటి రోజే హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర చేపట్టనుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నవంబర్ 2న ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 'లోక్‌తంత్ర బచావో - అరాజకతా హటావో' (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి - అరాచకాన్ని అడ్డుకోండి) నినాదంతో ఈ యాత్ర నిర్వహించనున్నట్లు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వెల్లడించారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని రామచందర్‌రావు ఆరోపించారు.

# మిత్రధర్మం పాటించాల్సిందే
## టీడీపీ ముఖ్య నేతలకు చంద్రబాబు కీలక ఆదేశాలు

- స్థానిక ఎన్నికలపై పార్టీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- 'చెప్పాం-చేస్తున్నాం' ప్రచారంతో ప్రజల్లోకి వెళ్లాలని నేతలకు ఆదేశం



**అమరావతి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పార్టీ ముఖ్య నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఎన్నికలను అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, ప్రతిఒక్కరూ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. 'చెప్పాం-చేస్తున్నాం' అనే నినాదంతో ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో మిత్రధర్మాన్ని తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు మాట్లాడుతూ.. "2024 సార్వత్రిక ఎన్నికల్లో అద్భుత విజయం తర్వాత మనం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. 151 సీట్లతో గెలిచి అరాచకాలు సృష్టించిన గొడ్డలి పార్టీని ప్రజలు కేవలం 11 సీట్లకే పరిమితం చేసి తిరుగుబాటు చేశారు. ఇప్పుడు మనం అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాం. ప్రభుత్వ సేవలను సులభతరం చేస్తూ సుపరి పాలన అందిస్తున్నాం. ఈ మంచి పనులను ప్రజలకు వివరించాలి" అని అన్నారు. కూటమి పార్టీల మధ్య క్షేత్రస్థాయిలో చక్కటి సమన్వయం ఉండాలని చంద్రబాబు గట్టిగా సూచించారు. "కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా నిలవాలి. మిత్రధర్మాన్ని పాటించడంలో ఎలాంటి వెసులుబాటు ఉండదు. మూడు స్థాయిల్లోనూ (కేంద్ర, రాష్ట్ర, స్థానిక) ఒకే ప్రభుత్వం ఉంటే జరిగే అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. వార్డు, డివిజన్ మొదలు ప్రతి స్థానంలోనూ కూటమి జెండాలు ఎగరాలి" అని ఆయన స్పష్టం చేశారు.

## ఏపీకి నీళ్లు వదిలి తెలంగాణకు
# కరువు తెచ్చిందే కాంగ్రెస్



**హైదరాబాద్ :** ఏపీకి నీళ్లు వదిలి తెలంగాణకు కరువు తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. తెలంగాణభవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ. 100 రోజులు 24 గంటలు నిరాటంకంగా పట్టిసీమ మోటార్ల ద్వారా నీళ్లెత్తిర్రు.. గోదావరి, కృష్ణా డెల్టాలను కాపాడుకున్నం.. అని పత్రికల్లో చదివాం.చంద్రబాబు నాయుడు 100 రోజులు పట్టిసీమ ద్వారా నీళ్లు ఎత్తి ఏపీకి కరువు లేకుండా చేశారు. మరి అదే గోదావరి నదిమీద పట్టిసీమ పైభాగంలో సమ్మక్క బ్యారేజ్ కట్టి, దేవాదుల ఫేజ్ 3 కూడా పూర్తి చేసి మీ చేతిలో పెట్టారు.

## హీరోయిన్లతో కేటీఆర్
# దుబాయ్ వెళ్లారు



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ఎమ్మెల్సీ వెంకట్ బల్మూర్ తీవ్రమైన వ్యక్తిగత ఆరోపణలు చేశారు. కేటీఆర్ తన పేరును మార్చుకుని ఇద్దరు హీరోయిన్లతో కలిసి దుబాయ్ వెళ్లారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.'రామ్ కేటీ', 'కే రామ్' అనే పేర్లతో కేటీఆర్ ఇద్దరు హీరోయిన్లు, మరో ఇద్దరు ప్రముఖులతో కలిసి దుబాయ్‌కు వెళ్లారని ఆరోపించారు.

జనరల్ న్యూస్

ఇదే మా నైజం...
ప్రజా నిజం

మంగళవారం 27-10-2026



# ఎలినినో ప్రభావాన్ని అధిగమించేందుకు

# గ్రామీణ ప్రజలకు సర్పంచులు సెక్రటరీలు సహకరించాలి

■ ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య.



**ప్రజా నిజం ఇల్లందు ప్రతినిధి :-** ఇల్లందు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కేధన సింగ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, ఇల్లందు పిఏసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ

ఇల్లందు మండలంలోని 29 గ్రామపంచాయతీలలో ఎలినినో ప్రభావం వల్ల రానున్న కాలంలో ఏర్పడే నీటి లభ్యత,ఉపాధి కరువులను అధిగమించేందుకు మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచులు సెక్రటరీలు గ్రామీణ ప్రజలకు చేయూతనిచ్చి కరువు బారిన పడకుండా చూడాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబులు పిలుపునిచ్చారు. వర్షాలు పడే అవకాశం సన్నగిల్లినందున వచ్చిన వర్షాన్ని నీటిని లభ్యతను వడిసి పట్టుకోవాలని, ప్రతి నీటి చుక్కను వృధా కానివ్వకుండా సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. వర్షాలు లేకపోవడం మూలంగా కరువు బారిన పడకుండా ఉపాధి హామీ పథకం కింద రైతులకు వ్యవసాయ కూలీలకు ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వబడుతుందని ప్రతి ఒక్కరికి పని కల్పించబడుతుందని పనిచేసే వారి వారి కష్టాన్ని బట్టి డబ్బులను సకాలంలో ఇవ్వబడుతుందని వారు తెలియజేశారు. రైతులు పంటల మార్పిడి చేయాలని బొబ్బర్లు, పెసర్లు లాంటి ఇతర ధాన్యాలను వేయాలని వారు తెలియజేశారు. విబి జి రామ్ పథకం ఉపాధి పథకం కింద 375 పనులు గుర్తించబడ్డాయని,ఈ ఉపాధి పనుల కింద డబ్బులు వచ్చి ఉన్నాయని నిధుల కొరత లేదని, కరువు అనే మాటే లేకుండా కరువును అధిగమించేందుకు ప్రతి ఒక్కరికి పని చూపించబడుతుందని వారు తెలియజేశారు. గతంలో ఉపాధి హామీ పథకంలో 100 రోజుల పని దినాలు ఉండేవని ఇప్పుడు 125 రోజులకు పెంచడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇప్పటికే కొంతమంది రైతులు వేసిన పంట సగం కూడా చేతికి రాకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం పేర్కొనే పంటలను మాత్రమే వేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందుకే కరువు ఏర్పడిందని కొంతమంది మతి లేని మాటలు మాట్లాడుతున్నారని, ఇది ప్రకృతి అని, కాలానికి ప్రభుత్వానికి సంబంధం ఉండదని ఇది తెలుసుకోకుండా అజ్ఞానులు మాట్లాడే మాటలను పట్టించుకోవద్దని ఆయన ఎద్దేవా చేశారు. తమ గ్రామ పంచాయతీలలో ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తమ పై అధికారులతో సంప్రదించి సమస్యలను వెంటనే పరిష్కరించు కోవాలని వారు పేర్కొన్నారు. మార్చిలో వచ్చే ఎండాకాలం అక్టోబర్ లోనే కనబడుతుందని ఈ నేపథ్యంలో పంటలు వేసి నష్టపోవద్దని నష్టం లేని వర్షాధారం లేని పంటలను వేయాలని వారు కోరారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతో పాటుఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, ఇల్లందు పిఏసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, మండల ప్రజా పరిషత్ స్పెషల్ ఆఫీసర్ అరుణ భారతి, ఇల్లందు ఎమ్మార్వో ఖాసీం, ఏపీవో జి. రమణ, ఇరిగేషన్ డిఈ, మిషన్ భగీరథ ఎఇ వెంకటేష్, సుదిమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ సుగుణయ్య, సుభాష్ నగర్ సర్పంచ్ వల్లాల మంగమ్మ, విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చందావత్ రమేష్ బాబు, కొమరారం సర్పంచ్ బిచ్య, రాబోయిన గూడెం సర్పంచ్ సురేష్, తిలక్ నగర్ సర్పంచ్ ధనసరి లావణ్య, మిట్టపల్లి సర్పంచ్ నాగార్జున, ఇందిరానగర్ సర్పంచ్ పాయం లలిత, ఇతర జిపి సర్పంచులు సెక్రటరీలు మండల ప్రజాపరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలకు దిశా నిర్దేశం చేసిన

# ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ప్రజా నిజం ఇల్లందు ప్రతినిధి :-** కాంగ్రెస్ పార్టీ ఖమ్మం, వరంగల్,నల్గొండ,ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి ఈనెల 29న ఇల్లెందుకు రానున్నందున ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల, కార్యకర్తల, నాయకుల సన్నాహక సమావేశాన్ని ఇల్లందు ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ

29వ తేదిన ఇల్లందుకు రానున్న కాంగ్రెస్ పార్టీ ఖమ్మం, వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకున్న ఓటరు జాబితాపై మండలాల వారిగా ఎమ్మెల్యే ఆరా తీస్తున్నారని ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఈనెల 29న ఇల్లందుకు రానున్నారని గ్రాడ్యుయేట్ పూర్తయిన ప్రతి ఒక్కరి దగ్గరికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెళ్లి ఓటు నమోదు చేసుకునేలా చూడాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దిశా నిర్దేశం చేశారు. 29వ తేదీన ఇల్లందులో జరిగే సర్వోత్తమ్ రెడ్డి సభకు జన సమీకరణ పై ముఖ్య నేతలకు ఎమ్మెల్యే పలు సూచనలు సలహాలు చేశారు.

గ్రాడ్యుయేట్ పూర్తయిన ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నిరుద్యోగులకుఇచ్చిన ఉద్యోగాలు, చేసిన అభివృద్ధి పనులు ఇవ్వబోయే ఉద్యోగాలపై సంక్షిప్తంగా ప్రతి ఒక్కరికి తెలియజేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డికి ఓటు వేసేలా చూడాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దిశా నిర్దేశం చేశారు. 29న జరిగే సర్వోత్తమ రెడ్డి సభకు భారీ జన సమీకరణ చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్టీ ముఖ్య నేతలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోల్లసూర్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మండల రామ్ మహేష్, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు మునిసిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు పిఏసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి జాఫర్, టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, రేపల్లెవాడ సర్పంచ్ భాను శారద, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, బయ్యారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిగళ్ల మాధవ్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య నేతలు క్రియాశీలక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కొటెం బుచ్చక్క ఆశయాల సాధనకై పోరాడుదాం



■ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు.

**ప్రజా నిజం ఇల్లందు ప్రతినిధి:-** సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ సీనియర్ సభ్యురాలు, ఆదివాసి ముద్దుబిడ్డ, మాజీ ఎంపీటిసి కామ్రేడ్ కొటెం బుచ్చక్క ఆశయాల సాధనకై పోరాడాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల ఆవునూరి మధు అన్నారు. సోమవారం ఇల్లందు మండలం చెన్నంగల గడ్డలో న్యూ డెమోక్రసీ ప్రాంతీయ కమిటీ నాయకులు బైరెడ్డి అనిల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆవునూరి మధు మాట్లాడుతూ కామ్రేడ్ బుచ్చక్క ఈనెల 13 న అనారోగ్యంతో మృతిచెందిందని, కామ్రేడ్ కొటెం బుచ్చక్క పేదల బతుకులు మార్చడం కోసం ప్రతిధ్వనించిన నిప్పుల కణమని కొనియాడారు. అడవి బిడ్డల హక్కుల కోసం నినదించిన ఆదివాసి బిడ్డ, మట్టి బతుకులను అర్థం చేసుకున్న ప్రజాప్రతినిధని అన్నారు. బుచ్చక్క సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీలో చురుకైన పాత్రను పోషించిందని, ముకుందాపురం ప్రాంతంలో న్యూడెమోక్రసీ నిర్వహించిన పోరాటాల్లో, పేదల పోడు భూముల కోసం ఎదిరించి కొట్లాడడంలో ప్రముఖ పాత్రను పోషించిందని, వ్యవసాయ కూలీ రేట్ల పెరుగుదల కోసం కూలీలను ఐక్యం చేసి కొట్లాడిందని, విద్య, అభివృద్ధి కోసం చెన్నగలగడ్డ హాస్టల్ నిర్మాణం కోసం, శక్తివంచన లేకుండా కృషి చేసిందని, తాగునీరు,సాగునీరు,విద్యుత్, వ్యవసాయం, పేద కార్మికుల వేతనాల పెరుగుదల కోసం, ప్రజా అభివృద్ధి కోసం దశాబ్దాలపాటు ప్రజల కోసం పని చేసిన నిజమైన కార్యకర్త అని అన్నారు. ఈ క్రమంలోనే విప్లవం పేరుతో కొనసాగిన మాఫియా ముఠాలు బుచ్చక్కను న్యూడెమోక్రసీకి రాజీనామా చేయాలని బెదిరింపులకు గురిచేసినా ఇంటిపైన దాడి చేసినా ఆ దాడులను తిప్పికొడుతూ వారి బెదిరింపులను ఎదిరించి, న్యూడెమోక్రసీ వెనుక దృఢంగా నిలబడ్డ ధీశాలి అని, అందుకే ప్రజలు బుచ్చక్కను రెండుసార్లు ఎంపిటిసి గా గెలిపించుకున్నారని తెలిపారు. కామ్రేడ్ బుచ్చక్క మరణం ఈ ప్రాంత ఉద్యమానికి, ప్రజలకు తీరని లోటని అన్నారు.

కామ్రేడ్ బుచ్చక్కకు విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు సాను భూతిని తెలిపారు.

ఈ సంతాప సభకు ముందు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సభలో న్యూడెమోక్రసీ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి, ఎదలపల్లి సత్యం, ఎం. డి.రాసుద్దీన్,వై.ప్రకాష్, కల్తి సుభద్ర, బొగ్గారపు వెంకన్న, యనగంటి చిరంజీవి, కోయల శ్రీను, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదివాసి పోరాటయోధుడు కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు

■ రమణాల లక్ష్మయ్య

■ తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి.



**ప్రజా నిజం ఇల్లందు ప్రతినిధి:-** ఇల్లందు మండల కేంద్రం కొత్త బస్టాండు ముందున్న విగ్రహాల అడ్డ వద్ద తుడుం దెబ్బ, ఆధార సొసైటీ, ఏ ఈ డబ్ల్యూ సి ఎ ఆధ్వర్యంలో సోమవారం కొమరం భీం విగ్రహానికి 86వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు దుగారావు వీరభద్రం అధ్యక్షతన కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య మాట్లాడుతు దేశవ్యాప్తంగా గత రెండు వందల సంవత్సరాలుగా భూమి కోసం, భుక్తి కోసం, జాతి మనుగడ కోసం ఆదివాసీలు నిరంతర పోరాటాలు కొనసాగిస్తున్నారని,ఆదివాసీ హక్కుల సాధన కోసం సాగిన పోరాటాల్లో ఎందరో వీరులు తమ ప్రాణాలను అర్పించారని,వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధన కోసం మనమంతా ఐక్యంగా ముందుకు సాగాలని తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య ఆదివాసీలకు విజ్ఞప్తి చేశారు. 1/70 చట్ట పరిరక్షణ కోసం ప్రభుత్వంతో పోరాడాలని,2023లో గిరిజనేతరుడైన ఎర్రంశెట్టి సత్యనారాయణ 1/70 చట్టాన్ని సవరించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుమారు 1,700 మంది గిరిజనేతరులు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారని, ఈ నేపథ్యంలో ఆదివాసీల హక్కులను, ఏజెన్సీ ప్రాంతాల చట్టపరమైన రక్షణను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టులో కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని రమణ లక్ష్మయ్య పేర్కొన్నారు.

జీవో నంబర్ 3 స్థానంలో కొత్త జీవో తీసుకురావాలని,జీవో నంబర్ 3 స్థానంలో ఆదివాసీ ఉద్యోగులకు న్యాయం జరిగేలా కొత్త జీవో తీసుకురావడానికి ఆదివాసీ ఎమ్మెల్యేలు ట్రైబల్ అడ్వైజరీ కమిటీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే తమ డిమాండ్‌పై ఆదివాసీ ఎమ్మెల్యేలు ట్రైబల్ అడ్వైజరీ కమిటీలో తీర్మానం చేసి, ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదివాసీ సంఘాలు కోరుతున్నాయని తెలిపారు.సాగులో ఉన్న పోడు భూములకు చట్టబద్ధమైన హక్కులు కల్పించి, అర్హులైన ఆదివాసీ రైతులందరికీ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఆదివాసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటాలను ప్రతి ఒక్కరూ గుర్తించి, భవిష్యత్తులో జరిగే కార్యక్రమాల్లో ఆదివాసీలు, ఆదివాసీ సంఘాలు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిస్తున్నామన్నారు.

కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు.

ఈ కార్యక్రమంలో బుగ్గ రామనాథం ఏ ఈ డబ్ల్యూ సి ఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, అరేం పాపారావు అడ్వకేట్ ఫోరాం అధ్యక్షులు ,వట్టం కన్నయ్య, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, దనసరి రామమూర్తి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్ణపాక నాగేశ్వరరావు, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం రాష్ట్ర కోకన్వీనర్, కోర్స రాములు, ఏ ఈ డబ్ల్యూ సి ఏ ఇల్లందు డివిజన్ అధ్యక్షులు, సూర్ణపాక రామారావు జిల్లా కార్యదర్శి, ఈసం కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు,సూర్ణపాక నరసయ్య (దాసు) ఇల్లందు మండల అధ్యక్షులు, పాయం బాబు, ఇల్లంఇదు మండల ప్రధాన కార్యదర్శి, యదలపల్లి ఎర్రయ్య, ఈసం కృష్ణ, పాయం నారాయణ, వజ్జా నాగమయ్య, కోడెమ్ స్వామి, కల్తీ వీరభద్రం, అలేం కృష్ణ, ముక్తి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల్లో కొట్టెం బుచ్చక్క

# సేవలు మరువలేనివి

■ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అశోక్.

**ప్రజా నిజం ఇల్లందు ప్రతినిధి:-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం చల్లసముద్రం ప్రాంతానికి చెందిన ఉమ్మడి ఎంఎల్ పార్టీ నాయకురాలు, మాజీ ఎంపీటీసీ కొట్టెం బుచ్చక్క వృద్ధాప్యంతో మృతి చెందిన విషయం విధితమే సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో

బుచ్చక్క సంతాప సభ భూక్య శివ అధ్యక్షతన జరిగింది. ఈ సంతాప సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి బుచ్చక్క ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ప్రజా ఉద్యమాల్లో ఆమె చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. బుచ్చక్క మరణం విప్లవ పార్టీలకు తీరని లోటని అన్నారు. బుచ్చక్క బతికున్నంత కాలం దోపిడీ పీడన లేని సమాజం కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. బుచ్చక్కకు నివాళులర్పించడం అంటే బుచ్చక్క ఆశయ సాధన కోసం పని చేసినప్పుడే బుచ్చక్కకు నిజమైన నివాళి అని వారు ఈ సందర్భంగా అన్నారు. నివాళులర్పించిన వారిలో, ప్రజా పందా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న ఎదలపల్లి సావిత్రి,రామ్ సింగ్.




న్యూడెమోక్రసీ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్ జిల్లా నాయకులు, సనప పొమ్మయ్య, భానోత్ ఊక్ల,గుగులోతు రామచంద్రు,వంగూరి వెంకన్న,సుంకర బుచ్చయ్య, అరుణోదయ రాష్ట్ర నాయకులు దంతాల నారాయణ, గ్రామ నాయకులు దొర పటేల్, అలెం అంజయ్య,జోగ సీతారాములు, పాయం శ్రీరాములు,కల్తి బిక్షం, సుంచు నాగమణి,పాలెం ఎర్రయ్య తదితరులు బుచ్చకకు నివాళులర్పించిన వారిలో వున్నారు.

## ముఖ్యమంత్రి గారు సింగరేణిలో

# కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచండి



■ షేక్ యాకుబ్ షావలి రాష్ట్రఅధ్యక్షులు.

**ప్రజా నిజం ఇల్లందు ప్రతినిధి:-** అయ్యా ముఖ్యమంత్రి గారు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచండి అని 9 సంవత్సరాలుగా పెరగని వేతనములతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకూబ్ షావలి కోరారు.

పి ఎస్ సి డబ్ల్యూ యు,(టియుసిఐ) అనుబంధ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం ఈనెల 30 శుక్రవారం రోజున ఇల్లందు

ఎల్లన్న విజ్ఞాన భవనంలో జరుగుతుందని ఈ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఇల్లందు పార్కులో కార్మికుల జనరల్ బాడీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తున్న సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీ యదేచ్ఛగా కొనసాగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. 9 సంవత్సరాల కాలం నుండి ఈ కార్మికుల జీతాలు పెరగలేదని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానంటుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచుతామని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావాలని పిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి కోల్బెల్టేరియంత పర్యటించి కార్మికులను మోసంచేసి ఓట్లు వేయించుకున్నారని అన్నారు. 9 సంవత్సరాలు కావస్తున్న సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు.

ఇది ప్రజా పాలన కాదని మోస కారి పాలన అని దుయ్యబట్టారు.ఈనెల 30న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీని ఇల్లందులో నిర్వహిస్తున్నామని కార్మికులు అందరూ విధిగా పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కాంట్రాక్టు కార్మికులకు పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో, సీనియర్ కార్మికురాలు మణెమ్మ, ఉపేందర్,బాలు,చిన్న మన్నెమ్మ, భాగ్యమ్మ, అరుణ, మల్లయ్య, సునీత, లావణ్య, సాయి, రత్తయ్యా, పుల్లయ్యా,మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కార్యకర్తలకు పిలుపు

**ప్రజా నిజం ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్:** ఖమ్మం అక్టోబర్ 26. పట్టభద్రుల ఓట్ల నమోదు సమయం సమీపిస్తున్న వేళ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పట్టభద్రులైన ప్రతి ఒక్కరిని 2023 లో డిగ్రీ పూర్తి చేసిన వారి ప్రతి ఒక్కరి చేత పట్టభద్రుల ఓటు నమోదు చేయించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు.



# మున్నూరు కాపు సభ్యత్వ నమోదు

# కార్యక్రమం వేగవతం చేయాలి

■ కొండా దేవయ్య

**ప్రజా నిజం ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్:** అక్టోబర్ 26, మున్నూరు కాపుల సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవతం చేయాలని మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య సోమవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో కోరారు,

ఈ సందర్భంగా మున్నూరు కాపు కుల బాంధవులతో సమావేశంలో మాట్లాడుతూ కుల సభ్యత్వ నమోదు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సిందిగా అందరూ బాధ్యత తీసుకొని ఈ కార్యక్రమాన్ని మహా యజ్ఞం లా చేపట్టి సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సెక్రెటరీ కనిపెట్టి నరసయ్య, మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు మూల గుండ్ల శ్రీహరి, నగర సెక్రెటరీ బైరిశెట్టి శ్రీనివాసరావు, కాపు నాయకులు , వెన్న పండు, సిహెచ్ విప్లవ కుమార్, గంటా భాస్కరరావు, పసుపులేటి నాగరాజు, గణేష్ నాయుడు, తీగల నరేష్, మల్లు వీరేందర్, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, అడపా రాము, సిహెచ్ సత్యనారాయణ, రాపర్తి అరవింద్ తదితరులు పాల్గొన్నారు





### గోపాల మిత్రులకు రావలసిన ఇన్సెంటివులు వెంటనే విడుదల చేయాలని

# గోపాల మిత్రుల డిమాండ్

**ప్రజా నిజం ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్:** తెలంగాణ రాష్ట్రంలో గోపాలమిత్రులుగా పశువులకు ఎన్ ఎ ఐ పి బకాయి ఇన్సెంటివులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర గోపాల మిత్రులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తెలంగాణ రాష్ట్రంలో సుమారు 1500 మంది గ్రామీణ అభివృద్ధిలో భాగంగా పశువులకు సేవలు అందిస్తున్న గోపాల మిత్రులు రావలసిన ఇన్సెంటివులు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమయుక్త ఆధ్వర్యంలో నడుస్తున్న నేషన్ వైడ్ ఆర్టిఫిషియల్ ఇన్సుమినేషన్ ప్రోగ్రాం పథకం క్రింద పశువులకు కృత్రిమ గర్భధారణ రైతుల ఇంటి ముంగిట సమయపాలన లేకుండా రైతు పిలిచిన వెంటనే వారి ఇంటికి వెళ్లి కృత్రిమ గర్భధారణ ద్వారా నాణ్యమైన మేలు జాతి పశు వుల అందిస్తున్నాము, కానీ మాకు రావలసిన కృత్రిమ గర్భధారణ ఇన్సెంటివ్.

చూడి పరీక్షల ఇన్సెంటివ్, దూడల పుట్టుక ప్రోత్సాహకాలు ఇన్సెంటివ్‌లు అందక గోపాల మిత్రులు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనో వేదనకు గురవుతున్నట్లు గోపాల మిత్రులు పేర్కొన్నారు, ప్రభుత్వం మా యొక్క ఆవే దన ఇప్పటికైనా అర్థం చేసుకొని మాకు రావా ల్సిన ఇన్సెంటివులు వెంటనే ఇప్పించవలసిందిగా రాష్ట్రంలోని గోపాల్ మిత్రులు సంబంధిత అధికా రులను, సంబంధిత మంత్రి నీ సంప్రదించటం జరిగిన రావలసిన ఇన్సెంటివులు ఇంతవరకు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

### మెగ్నీషియం సప్లిమెంట్లలో ఎన్ని రకాలు ఉన్నాయి

# అవి ఎలా పనిచేస్తాయి..?




ప్రస్తుతం ఆరోగ్యం, పోషకాహారంపై ఆసక్తి ఉన్న వారిలో మెగ్నీషియం సప్లిమెంట్ల వినియోగం పెరుగుతోంది. మెరుగైన నిద్ర, ఒత్తిడి తగ్గింపు, జీర్ణక్రియ మెరుగుదల, శరీరానికి శక్తి అందడం వంటి ప్రయోజనాల కోసం చాలామంది వీటిని తీసుకుంటున్నారు. అయితే అన్ని రకాల మెగ్నీషియం సప్లిమెంట్లు ఒకే విధంగా పనిచేయవు. ఏది ఎక్కువగా ప్రాచుర్యంలో ఉందో చూసి ఎంచుకోవడం కంటే, మన అవసరాలకు తగిన రకాన్ని గుర్తించడం ముఖ్యమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**మెగ్నీషియం గ్లైసినేట్..**

మెగ్నీషియం గ్లైసినేట్ ఒత్తిడి తగ్గించడం, ప్రశాంతంగా ఉండడం, నిద్ర నాణ్యత మెరుగుపరచడం, కండరాలు విశ్రాంతి పొందడంలో సహాయపడే రకంగా పేర్కొంటారు. ఇందులో మెగ్నీషియం, ప్రశాంతతకు తోడ్పడే గ్లైసిన్ అనే అమైనో ఆమ్లంతో కలిపి ఉంటుంది. మెగ్నీషియం సిట్రేట్‌ను అప్పుడప్పుడు వచ్చే మలబద్ధకం నుంచి ఉపశమనం పొందేందుకు ఉపయోగిస్తారు. ఇది శరీరంలో మెగ్నీషియం స్థాయిలను పెంచడానికి తోడ్పడుతుంది. అయితే అధిక మోతాదులో తీసుకుంటే విరేచనాలు, కడుపులో మెలికలు వంటి సమస్యలు వస్తాయి. మెగ్నీషియం మాలియేట్ శరీరంలో శక్తి ఉత్పత్తికి తోడ్పడుతుంది. రోజువారీ అలసట, కండరాల నొప్పులను తగ్గించడంలో ఉపయోగపడుతుంది.

**మెగ్నీషియం ఎల్-థ్రియోనేట్..**

మెగ్నీషియం ఎల్-థ్రియోనేట్ మెదడు ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రతకు మద్దతు ఇచ్చే రకంగా ప్రచారంలో ఉంది. ఇది మెదడు కణాల్లో మెగ్నీషియం స్థాయిలను పెంచుతుంది. మెగ్నీషియం టారేట్‌ను గుండె ఆరోగ్యానికి, రక్తపోటు నియంత్రణకు తోడ్పడే రకంగా వైద్య నిపుణులు సూచిస్తారు. ఇది శరీరంలో సులభంగా శోషించబడుతుందని, జీర్ణవ్యవస్థపై తక్కువ ప్రభావం చూపుతుందని నిపుణులు వివరిస్తున్నారు. మెగ్నీషియం ఆక్సైడ్ సాధారణంగా కొన్ని ఆమ్లత్వ నివారణ మందుల్లో, పోషక సప్లిమెంట్లలో ఉంటుంది. ఇందులో మెగ్నీషియం పరిమాణం ఎక్కువగా ఉన్నప్పటికీ, పేగుల్లో శోషణ తక్కువగా ఉంటుంది. అందువల్ల శరీరంలోని మెగ్నీషియం స్థాయిలను పెంచడం కంటే కొన్ని జీర్ణ సంబంధిత సమస్యల కోసం దీనిని ఉపయోగిస్తారు.

**అన్నీ ఒకే విధంగా పనిచేస్తాయా..**

ప్రతి రకమైన మెగ్నీషియం ఒకే ప్రయోజనాన్ని అందించదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. నిద్ర, ఒత్తిడి, జీర్ణక్రియ, శక్తి లేదా గుండె ఆరోగ్యం.. ఏ అవసరం కోసం తీసుకోవాలనుకుంటున్నామో దాని ఆధారంగా ఎంపిక చేసుకోవాలి. కేవలం ఇతరులు వాడుతున్నారని లేదా ప్రాచుర్యంలో ఉందని సప్లిమెంట్లను తీసుకోకూడదు. వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులు, అవసరమైన మోతాదు, ఇతర మందులతో ఉండే ప్రభావాలను పరిగణనలోకి తీసుకుని వైద్యులు లేదా అర్హత కలిగిన పోషకాహార నిపుణుల సలహాతోనే వీటిని వాడడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు

### మలేరియా టీకా ధరలు తగ్గింపు

# మరో 10 లక్షల మంది పిల్లలకు రక్షణ..!

మలేరియా మహమ్మారి నుంచి చిన్నారులను రక్షించడం కోసం భారత్ బయోటెక్ కంపెనీ కీలక ముందడుగు వేసింది. అంతర్జాతీయ సంస్థలు 'గవి యునిసెఫ్' తో కలిసి మలేరియా వ్యాక్సిన్ ధరను దాదాపు 40 శాతం తగ్గించేందుకు భారత్ బయోటెక్ ఒప్పందం కుదుర్చుకుంది. దాంతో ప్రస్తుతం ఒక్క డోసుకు 9.30 యూరోలుగా ఉన్న ధర 5.50 యూరోలకు తగ్గనుంది. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.600 లోపే ఉంటుంది.

ఈ తగ్గింపు ధర 2027 ప్రారంభం నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో 2027-2029 మధ్య చిన్నారుల టీకా కార్యక్రమాలకు దాదాపు 50 మిలియన్ డాలర్లు ఆదా కానున్నాయి. ఈ నిధులతో మరో 10 లక్షల మంది పిల్లలకు మలేరియా వ్యాక్సిన్ అందించవచ్చని అంచనా. భారత్ బయోటెక్ ఈ వ్యాక్సిన్‌ను 'మాస్కివాక్' పేరుతో తయారు చేస్తున్నది. దీని అసలు పేరు ఆర్‌టీఎస్, ఎస్/ఏఎస్01. జీఎస్‌కే, పాత్ సంస్థలు, వాటి భాగస్వాములు ఈ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశాయి. 2021లో ప్రపంచ ఆరోగ్య సంస్థ చిన్నారుల్లో మలేరియా నివారణ కోసం విస్తృత వినియోగానికి ఈ వ్యాక్సిన్‌ను సిఫారసు చేసింది. ప్రస్తుతం దీని తయారీ బాధ్యతలను జీఎస్‌కే నుంచి భారత్ బయోటెక్‌కు బదిలీచేసే ప్రక్రియ కొనసాగుతున్నది. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, మరిన్ని దేశాలకు వ్యాక్సిన్ అందుబాటులోకి తీసుకురావడం దీని ప్రధాన లక్ష్యం. ఈ వ్యాక్సిన్‌ను నాలుగు డోసుల కోర్సుగా ఇస్తారు. మలేరియా వ్యాప్తి కాలానుగుణంగా ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సరైన సమయంలో నాలుగు డోసులు తీసుకుంటే మలేరియా కేసులు సుమారు 75 శాతం తగ్గే అవకాశం ఉందని యునిసెఫ్ తెలిపింది.అయితే ఈ వ్యాక్సిన్ పూర్తిస్థాయి రక్షణ




ఇవ్వదు. దోమతెరలు వాడటం, దోమల నియంత్రణ చర్యలు చేపట్టడం, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం కూడా అవసరం.

ప్రపంచవ్యాప్తంగా 2024లో సుమారు 28.2 కోట్ల మలేరియా కేసులు నమోదయ్యాయి.

ఈ వ్యాధితో 6.10 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.

వీరిలో అత్యధిక మరణాలు ఆఫ్రికాలోనే సంభవించాయి. ఆ ప్రాంతంలో ఐదేళ్లలోపు చిన్నారులే ఎక్కువగా మృత్యు వాత పడుతున్నారు.

ప్రస్తుతం 25 ఆఫ్రికా దేశాల్లో సాధారణ టీకా కార్యక్రమాల్లో మలేరియా వ్యాక్సిన్‌ను చేర్చారు. యునిసెఫ్ ఇప్పటివరకు 7.4 కోట్లకు పైగా డోసులను సేకరించి పంపిణీ చేసింది

### క్యాన్సర్ చికిత్స తీసుకునే రోగుల్లో గుండె ఆరోగ్యంపై ప్రభావం పడుతుందా..?

# నిపుణులు ఏం చెబుతున్నారు..?

క్యాన్సర్ చికిత్సలో గతంతో పోలిస్తే ఎంతో పురోగతి సాధించాం. కీమోథెరపీ, లక్ష్యిత చికిత్సలు, రోగనిరోధక వ్యవస్థ ఆధారిత చికిత్సలు, రేడియేషన్ చికిత్సల్లో వచ్చిన అభివృద్ధి వల్ల ఎంతోమంది రోగులు ఎక్కువ కాలం జీవించగలుగుతున్నారు. చికిత్స పూర్తయ్యాక సాధారణ జీవితానికి తిరిగి వస్తున్నారు. అయితే క్యాన్సర్‌ను నియంత్రించడంతోపాటు రోగి గుండె ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపడం అవసరం. ఎందుకంటే కొన్ని క్యాన్సర్ చికిత్సలు గుండె కండరాలు, రక్తపోటు లేదా గుండె కొట్టుకునే తీరుపై ప్రభావం చూపిస్తాయి. ఈ ప్రమాదం ఉపయోగించే మందులు, వాటి మోతాదు, చికిత్సల కలయిక, రోగి ఆరోగ్య పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం లేదా గతంలో గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి మరింత జాగ్రత్తగా పర్యవేక్షణ అవసరమవుతుంది. అయితే క్యాన్సర్ చికిత్స పొందే ప్రతి ఒక్కరికీ గుండె సమస్యలు వస్తాయని కాదు. ముందుగానే మార్పులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడమే గుండె పరీక్షల ముఖ్య ఉద్దేశం.



**ఏ మందులతో ఎలాంటి ప్రభావం..**

డోక్సోరుబిసిన్, ఎపిరుబిసిన్ వంటి కొన్ని కీమోథెరపీ మందులను రొమ్ము క్యాన్సర్, లింఫోమా తదితర క్యాన్సర్ల చికిత్సలో ఉపయోగిస్తారు. కొందరిలో ఇవి గుండె కండరాలను బలహీనపరిచి రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. మందుల మొత్తం మోతాదు పెరిగే కొద్దీ ప్రమాదం కూడా పెరిగే అవకాశం ఉంటుంది. హెచ్‌ఈఆర్-2 పాజిటివ్ రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే ట్రాస్టుజుమాబ్ కూడా కొందరిలో గుండె పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇతర లక్ష్యిత చికిత్సలు రక్తపోటును పెంచే అవకాశం ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ ఆధారిత చికిత్సలు అరుదుగా గుండె కండరాల్లో వాపును కలిగిస్తాయి. ఇది అత్యవసర వైద్య సహాయం అవసరమయ్యే పరిస్థితి. ఛాతీ భాగానికి ఇచ్చే రేడియేషన్ చికిత్స వల్ల కూడా కొందరిలో గుండెపై ప్రభావం పడుతుంది. కొన్ని సమస్యలు చికిత్స పూర్తయిన సంవత్సరాల తర్వాత కూడా కనిపిస్తాయి. చికిత్సకు ముందు, అవసరాన్ని బట్టి ఈసీజీ, ఎకో పరీక్షలు, గుండె కండరాలపై ఒత్తిడి లేదా నష్టాన్ని సూచించే రక్త పరీక్షలు నిర్వహిస్తారు. చికిత్స సమయంలోనూ గుండె పనితీరును క్రమం తప్పకుండా పరిశీలిస్తారు.

**ఇరు విభాగాల వైద్యులు కలిసి పనిచేయాలి..**

క్యాన్సర్ చికిత్సతోపాటు గుండె ఆరోగ్యాన్ని పర్యవేక్షించడంలో క్యాన్సర్ వైద్యులు, గుండె వైద్యులు కలిసి పనిచేయడం కీలకం. ఈ రెండు విభాగాలు సమన్వయంతో పనిచేసే ప్రత్యేక వైద్య విధానాన్ని కార్డియో-ఆంకాలజీ అంటారు. క్యాన్సర్ వైద్యులు వ్యాధిని నియంత్రించేందుకు అవసరమైన చికిత్సలను అంచనా వేస్తే, గుండె వైద్యులు హృదయ సంబంధిత ప్రమాదాలను గుర్తించి సమస్యలను నిర్వహించడంలో సహాయపడతారు. చికిత్స సమయంలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, పాదాల వాపు, అసాధారణ అలసట, ఛాతీలో అసౌకర్యం, గుండె వేగంగా లేదా అసమానంగా కొట్టుకోవడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ఇవి తప్పనిసరిగా గుండె సమస్యలనే సూచించకపోయినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. గుండె పనితీరు తగ్గినప్పుడు క్యాన్సర్ చికిత్సను వెంటనే నిలిపివేయాల్సిన అవసరం ప్రతిసారీ ఉండదు. పరిస్థితిని బట్టి గుండెకు రక్షణ కల్పించే మందులు, అదనపు పర్యవేక్షణతో చికిత్స కొనసాగించవచ్చు. మరికొన్ని సందర్భాల్లో చికిత్సను తాత్కాలికంగా నిలిపివేయడం లేదా మార్చడం అవసరమవుతుంది.

**చికిత్స పూర్తయ్యాక కూడా పర్యవేక్షణ అవసరం..**

క్యాన్సర్ చికిత్స పూర్తయిన తర్వాత కూడా గుండె ఆరోగ్యంపై శ్రద్ధ కొనసాగాలి. కొన్ని చికిత్సల ప్రభావాలు నెలలు లేదా సంవత్సరాల తర్వాత బయటపడతాయి. అందువల్ల క్యాన్సర్ నుంచి కోలుకున్నవారు కూడా తమ ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా గుండె పరీక్షలు చేయించుకోవాలి. చికిత్స సమయంలో ఏ పరీక్షలు అవసరం, వాటి ఫలితాల అర్థం ఏమిటి, తదుపరి చర్యలు ఎలా ఉంటాయి అనే విషయాలను వైద్యులను అడిగి తెలుసుకోవాలి. తమకు గతంలో ఉన్న ఆరోగ్య సమస్యలను తెలియజేయడంతోపాటు కొత్త లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడికి చెప్పాలి. వైద్యుల సలహా లేకుండా క్యాన్సర్ మందులను ఆపడం లేదా వాటి మోతాదును మార్చడం చేయకూడదు. క్యాన్సర్‌ను జయించడం మాత్రమే విజయవంతమైన చికిత్సకు కొలమానం కాదు. రోగులు కోలుకుని, రోజువారీ జీవితానికి తిరిగి వచ్చి, దీర్ఘకాలం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించేలా చూడడం కూడా అంతే ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు

# క్యాన్సర్ లేదా అవయవ మార్పిడి పేషెంట్లకు

# ఫంగస్ ఇన్‌ఫెక్షన్లు ఎందుకు ప్రమాదకరం అవుతాయి..?

సాధారణంగా ఆరోగ్యంగా ఉన్నవారిలో శరీర రోగనిరోధక వ్యవస్థ శిలీంధ్రాల వల్ల తీవ్రమైన వ్యాధులు రాకుండా అడ్డుకుంటుంది. అయితే క్యాన్సర్ చికిత్స పొందుతున్నవారు, అవయవ మార్పిడి చేయించుకున్నవారు, రోగనిరోధక శక్తి బాగా తగ్గినవారిలో ఇవే శిలీంధ్రాలు ప్రాణాపాయ ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. గాలిలో ఉండే శిలీంధ్ర బీజాలను ఆరోగ్యవంతులు ప్రతిరోజూ పీల్చుకున్నప్పటికీ సాధారణంగా ఎలాంటి సమస్యలు రావు. ఊపిరితిత్తుల్లోని రక్షణ కణాలు, తెల్ల రక్తకణాలు, టీ లింఫోసైట్లు వాటిని నియంత్రిస్తాయి. కానీ తీవ్రమైన కీమోథెరపీ వల్ల న్యూట్రోఫిల్స్ అనే తెల్ల రక్తకణాల ఉత్పత్తి తగ్గుతుంది. అవయవ మార్పిడి తర్వాత శరీరం కొత్త అవయవాన్ని తిరస్కరించకుండా ఇచ్చే మందులు కూడా రోగనిరోధక శక్తిని అణచివేస్తాయి. ముఖ్యంగా రక్త క్యాన్సర్లు, దీర్ఘకాలం తెల్ల రక్తకణాలు తగ్గిపోవడం, మూలకణ మార్పిడి తర్వాత వచ్చే సమస్యలు ఉన్నవారికి ముప్పు ఎక్కువగా ఉంటుంది. కాండిడా, ఆస్పెర్జిల్లస్, మ్యూకోరేల్స్ వంటి శిలీంధ్రాలు వీరిలో తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి.



**ఇన్‌ఫెక్షన్‌తో ఏం జరుగుతుంది..?**

ఆస్పెర్జిల్లస్ సాధారణంగా శ్వాస ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. రోగనిరోధక శక్తి తగ్గినవారిలో ఇది రక్తనాళాల్లోకి చొచ్చుకెళ్లి రక్తప్రసరణకు అడ్డంకులు, కణజాల నష్టం కలిగిస్తాయి. కొన్నిసార్లు మెదడు సహా ఇతర అవయవాలకు కూడా వ్యాపిస్తుంది. కాండిడా సాధారణంగా జీర్ణవ్యవస్థలో ఎలాంటి హాని చేయకుండా ఉంటుంది. అయితే కీమోథెరపీ వల్ల నోరు, పేగుల లోపలి పొర దెబ్బతింటే ఈ శిలీంధ్రం రక్తంలోకి ప్రవేశిస్తుంది. రక్తనాళాల్లో ఉంచే వైద్య గొట్టాలపై కూడా ఇది పెరిగే అవకాశం ఉంది. విస్తృత ప్రభావం కలిగిన యాంటీబయాటిక్స్ వాడకం వల్ల శరీరంలోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియా తగ్గి ఇన్ఫెక్షన్ ముప్పు పెరుగుతుంది. మ్యూకోరేల్స్ శిలీంధ్రాలు కూడా రక్తనాళాలను దెబ్బతీసి ముక్కు, సైనస్‌లు, కళ్ల చుట్టుపక్కల భాగాలు, మెదడు లేదా ఊపిరితిత్తుల్లో కణజాల నాశనానికి దారితీస్తుంది. మధుమేహం నియంత్రణలో లేకపోవడం, స్టెరాయిడ్ల వాడకం కూడా ప్రమాదాన్ని పెంచుతాయి.

**ఎలాంటి పరీక్షలు చేస్తారు..**

ఈ ఇన్ఫెక్షన్లను గుర్తించడం సవాలుతో కూడుకున్నది. రక్త పరీక్షల్లో అన్ని సందర్భాల్లో శిలీంధ్రాలు కనిపించవు. అందువల్ల ప్రమాదం ఎక్కువగా ఉన్నవారికి సీటీ స్కాన్, గాలాక్టోమానన్ యాంటిజెన్ పరీక్ష, బీటా-డి-గ్లూకాన్ పరీక్ష వంటి విధానాలు ఉపయోగపడతాయి. అయితే ప్రతికూల ఫలితం వచ్చినంత మాత్రాన ఇన్ఫెక్షన్ లేదని నిర్ధారించలేం. ముఖ్యంగా మ్యూకోర్మైకోసిస్‌ను గుర్తించడానికి చిత్రీకరణ పరీక్షలతోపాటు కణజాల పరీక్షలు అవసరమవుతాయి. దీర్ఘకాలం జ్వరం తగ్గని, రోగనిరోధక శక్తి తీవ్రంగా తగ్గిన కొందరు రోగులకు ముందుగానే శిలీంధ్ర నిరోధక మందులు ఇవ్వాల్సి వస్తుంది. ఇన్ఫెక్షన్ ఉన్నట్లు బలమైన అనుమానం ఉండి రోగి పరిస్థితి తీవ్రంగా ఉంటే చికిత్సను ఆలస్యం చేయకూడదు.

**మందులను వాడాల్సిందేనా..**

శిలీంధ్ర నిరోధక మందులు ఈ ఇన్ఫెక్షన్ల చికిత్సలో ప్రాణాలను కాపాడుతాయి. అయితే కొన్ని మందులు అవయవ మార్పిడి తర్వాత వాడే టాక్రోలిమస్ వంటి మందులతో పరస్పర ప్రభావం చూపుతాయి. అందువల్ల వైద్యులు మందుల స్థాయిలను పర్యవేక్షించి అవసరమైన మార్పులు చేస్తారు. అధిక ప్రమాదం ఉన్నవారికి ముందస్తు నివారణ మందులు ఇవ్వడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం, అవసరమైన పరీక్షలను త్వరగా చేయించడం కూడా ముఖ్యం. సాధారణంగా మన చుట్టూ ఉండే లేదా శరీరంలోనే ఉండే శిలీంధ్రాలు, రోగనిరోధక శక్తి బలహీనపడినప్పుడు ప్రమాదకరంగా మారుతాయి. ముందస్తు గుర్తింపు, సరైన నివారణ, తగిన చికిత్సతో తీవ్రమైన పరిణామాలను తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# వయస్సు మళ్లుతున్న మహిళల్లో ఈ లక్షణాలు కనిపిస్తుంటే

# జాగ్రత్త పడాల్సిందే..

ప్రతి ఏడాది ఈ నెలలో ప్రపంచ రుతువిరతి దినోత్సవాన్ని నిర్వహిస్తారు. రుతువిరతిపై ఉన్న అపోహలు, సంకోచాలను తొలగించడం, మహిళలు తమ సమస్యల గురించి బహిరంగంగా మాట్లాడేలా ప్రోత్సహించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. 2026లో ఈ దినోత్సవ ప్రధాన అంశం మధ్య వయసులో దీర్ఘకాలిక నొప్పులు. రుతువిరతి సమయంలో కలిగే కీళ్ల నొప్పులు, ఇతర కారణాలు స్పష్టంగా తెలియని నొప్పులను గుర్తించి, మహిళలకు సరైన వైద్య సహాయం అందించడంపై ఈసారి దృష్టి సారించారు. రుతువిరతి సహజమైన జీవన దశ అయినప్పటికీ, దాని ప్రభావాలను నిర్లక్ష్యం చేయకూడదు.



**ఎలాంటి లక్షణాలు ఉంటాయి..**

రుతువిరతి అంటే వేడి ఆవిర్లు రావడం, నెలసరి క్రమం తప్పడం మాత్రమే కాదు. ఈ సమయంలో హార్మోన్ల మార్పుల వల్ల నిద్రకు ఆటంకం కలగడం, తరచూ మెలకువ రావడం, తగినంతసేపు నిద్రపోయినా అలసటగా అనిపించడం వంటి సమస్యలు ఎదురవుతాయి. చిరాకు, ఆందోళన, మానసిక స్థితిలో మార్పులు, ఏకాగ్రత తగ్గడం, మతిమరుపు వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఇవి రోజువారీ పనులు, ఉద్యోగ సామర్థ్యంపై ప్రభావం చూపుతాయి. అయితే తీవ్రమైన లేదా దీర్ఘకాలిక మానసిక సమస్యలను హార్మోన్ల మార్పుల వల్లే కలిగాయని భావించకుండా వైద్యుల సలహా తీసుకోవాలి.

**నెలసరి మధ్యలో ఇలా జరిగితే..**

యోని పొడిబారడం, దురద, లైంగిక సంబంధాల సమయంలో అసౌకర్యం, లైంగిక ఆసక్తి తగ్గడం, మూత్ర సంబంధిత సమస్యలు కూడా కొందరు మహిళల్లో కనిపిస్తాయి. కీళ్ల నొప్పులు, తలనొప్పి, శరీర బరువులో మార్పులు, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కూడా ఎదురవుతాయి. అయితే వీటికి ఇతర ఆరోగ్య సమస్యలు కారణం అవుతాయి. రుతువిరతికి ముందు నెలసరి క్రమం మారడం సాధారణమే అయినప్పటికీ, అధిక రక్తస్రావం, నెలసరి మధ్యలో రక్తస్రావం లేదా లైంగిక సంబంధాల తర్వాత రక్తస్రావం జరిగితే స్త్రీ వైద్య నిపుణులను సంప్రదించాలి. రుతువిరతి పూర్తయిన తర్వాత ఒక్కసారి రక్తపు చుక్కలు కనిపించినా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

**చికిత్స అవసరం..**

ఈ లక్షణాలను మహిళలు భరించాల్సిందేనని భావించకూడదు. వైద్యులను సంప్రదించడం ద్వారా అవి రుతువిరతి వల్ల కలిగాయా, మరేదైనా సమస్య కారణమా అనేది తెలుసుకోవచ్చు. అవసరాన్ని బట్టి జీవనశైలిలో మార్పులు, మానసిక కౌన్సెలింగ్, హార్మోన్లు కాని చికిత్సలు లేదా తగిన మహిళలకు హార్మోన్ చికిత్సను సూచిస్తారు. చికిత్స ఎంపిక వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులు, ప్రయోజనాలు, ప్రమాదాల పరిశీలనపై ఆధారపడి ఉంటుంది. లక్షణాలను ముందుగానే గుర్తించడం, వాటి గురించి బహిరంగంగా మాట్లాడడం, సమయానికి వైద్య సహాయం పొందడం ద్వారా మహిళలు ఈ దశను మరింత ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు

ఇదే మా నైజం...
ప్రజా నిజం
మంగళవారం 27-10-2026



# సంపాదకీయం



## రాజకీయాలలో 'భారతీయ ఆత్మ' ఎక్కడ?

భారత రాజకీయ యవనికపై ప్రస్తుతం నడుస్తున్న పరిణామాలు కేవలం సాధారణ ప్రభుత్వ మార్పిడి లేదా ప్రతిపక్షాల విమర్శల చుట్టూ మాత్రమే తిరగడం లేదు. అది అంతకంటే లోతైన, తీవ్రమైన ప్రజాస్వామ్య సంక్షోభాన్ని సూచిస్తోంది. సృష్టి, వినాశనాల మధ్య సాగే మహా తాండవ నృత్యానికి నిర్దిష్టమైన ప్రణాళిక అవసరం లేదని, విశ్వానికి ఆ అడుగులు ముందే తెలుసని కాంగ్రెస్ నాయకుడు రాహు ల్ గాంధీ పేర్కొన్న మాటలు ప్రస్తుత రాజకీయ వాతావరణానికి సరిగ్గా సరిపోతాయి. అధికార పీఠంపై ఉన్న ప్రభుత్వ అణచివేత చర్యలు ఎంతటి తీవ్రమైన స్థాయికి చేరుతున్నాయో, దానికి అంతే స్థాయిలో వీధుల్లో యువత నుంచి తీవ్రమైన తిరుగుబాటు ఎదురవుతోంది. ఈ పరిస్థితులు దేశ రాజకీయ భవిష్యత్తును ఒక సరికొత్త మలుపు తిప్పే సూచనలను స్పష్టంగా కనిపింపజేస్తున్నాయి.నేడు మన కళ్లముందు కనిపిస్తున్న అత్యంత విచారకరమైన నిజమేమిటంటే, వలసపాలన ముగిసి దశాబ్దాలు గడిచినా, భారత పాలనా యంత్రాంగం, రక్షక భట వ్యవస్థలు ఇంకా నాటి ముద్రల నుంచి బయటపడలేకపోవడమే. ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుడు చెప్పేదే నిజమని నమ్మి, అతడు తప్పు చేశాడని నిరూపించే బాధ్యత ప్రభుత్వంపై ఉండాలి. కానీ మన దేశంలో ప్రతి పౌరుడినీ అనుమానాస్పదంగా చూడటం, అతడు తన నిర్దోషిత్వాన్ని తాను నిరూపించుకోవాల్సిన పరిస్థితికి నెట్టడం పరిపాటిగా మారింది. పోలీసు బలగాలు సైతం తమ రాజకీయ యజమానుల ప్రయోజనకరం, వారి ఆదేశాలతో శాంతియుత నిరసనకారులు, మహిళలు, విద్యార్థులపై నిర్దాక్షిణ్యంగా దాడులు చేస్తుండటం అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను దిగజార్చుతోంది. 1977 అత్యవసర పరిస్థితి కాలంలో నటి స్నేహలతా రెడ్డి, సాంకేతిక విద్యార్థి పి. రాజన్ వంటి వారి ప్రాణాలు బలితీసుకున్న నాటి పోలీసు క్రూరత్వం నేటికీ మారలేదనడానికి ప్రస్తుత సంఘటనలే ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. 1977లో జాతీయ రక్షక భట సంఘం ఏర్పాటైనా, అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినా రక్షక భట సంస్కరణలు నెరవేరకుండా కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి.ప్రస్తుత మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను, సామాజిక కార్యకర్తలను, విద్యార్థులను ఏళ్ల తరబడి విచారణ లేకుండా జైళ్లలోనే ఉంచడానికి ఉపయోగిస్తున్న నిరంకుశ చట్టాల మూలాలు గత పాలనలోనే ఉన్నాయి. భీమా కోరేగావ్ నిందితులు, శార్జీల్ ఇమామ్, ఉమర్ ఖలీద్ వంటి వారిపై ఉపయోగిస్తున్న చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం, జాతీయ భద్రతా చట్టం, సమాచార సాంకేతిక చట్టంలోని వివాదాస్పద విభాగాలు, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం వంటి వాటిని గతంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం తెచ్చినవేనన్నది చేదు నిజం. నేడు పాలక ప్రభుత్వం ఆ చట్టాల పదును పెంచి పౌర హక్కులను, విమర్శకుల గొంతులను మరింతగా కాలరాస్తోంది. ప్రజాస్వామ్యాన్ని మరియు దేశ భద్రతను రక్షించడానికని తెచ్చిన చట్టాలే నేడు పౌరుల ప్రాథమిక హక్కులను తొక్కిపెట్టే ఆయుధాలుగా మారడం ఒక చారిత్రక నిర్ణయం. గతాన్ని సరిదిద్దుకుని, తమ హయాంలో చేసిన పొరపాట్లను అంగీకరించి ప్రాయశ్చిత్తం చేసుకున్నప్పుడే విపక్షాలకు ప్రజాస్వామ్య వ్యవస్థను పునరుద్ధరించే నైతిక హక్కు దక్కుతుంది.అదే సమయంలో, దేశ రాజధాని ఢిల్లీ వీధుల్లో జరుగుతున్న నిరసనలు, తిరుగుబాట్లు నూతన రాజకీయ చైతన్యానికి సంకేతంగా నిలుస్తున్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల ఆక్రోశం, అంతర్జాల మాధ్యమాల్లో పొంగిపొర్లుతున్న యువత ఆగ్రహం వ్యవస్థాగత మార్పును గట్టిగా కోరుకుంటున్నాయి. దేశంలో ప్రధానమైన ప్రదేశంలో 'త్రివర్ణ పతాక ప్రదర్శన'కు అనుమతి నిరాకరించడం, చేతిలో జాతీయ జెండాను చేతబూనిన వారిని కూడా అనుమానించడం చూస్తుంటే, అసలు పౌరుడు దేశభక్తుడో కాదో నిర్ణయించే హక్కు ఎవరికి ఉందనే ప్రశ్న ప్రతి ఒక్కరిలో తలెత్తుతోంది. ప్రభుత్వం ప్రజల దృష్టిని ఈ ఆందోళనల నుంచి మళ్లించడానికి ఎంత ప్రయత్నించినా, వీధుల్లో వ్యక్తమవుతున్న నిరసన జ్వాలల కాకను కప్పిపుచ్చడం ఏమాత్రం సాధ్యం కావడం లేదు. విదేశాంగ దౌత్యం, అంతర్జాతీయ చమురు ఒప్పందాల మెరుపుల వెనుక దేశీయంగా చెలరేగుతున్న తీవ్ర అసంతృప్తిని కప్పిపుచ్చడం సులభం కాదు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పర్యటనలు, పారిశ్రామిక దిగ్గజాల వ్యాపార వ్యూహాలు ప్రభుత్వానికి కొంత ఊరటనిచ్చినప్పటికీ, స్వదేశంలో మండుతున్న నిరుద్యోగం, అణచివేత సమస్యలకు అవి ఏమాత్రం పరిష్కారం చూపలేవు. విదేశాల్లో భారత్ తన బలాన్ని, ప్రభావాన్ని చాటుకోవాలంటే ముందుగా స్వదేశంలో ఉత్పన్నమవుతున్న రాజకీయ అలజడులను కారుణ్యంతో, రాజ్యాంగబద్ధంగా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికార బలగాలతో, అణచివేత చర్యలతో నిరసనలను తాత్కాలికంగా ఆపవచ్చేమో కానీ, పౌరుల మనస్సులో రగులుతున్న అసంతృప్తిని చల్లార్చలేరు. రాబోయే రోజుల్లో జరిగే వివిధ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు కేవలం సాధారణ అధికార మార్పిడికి మాత్రమే కాకుండా, ఈ నిరంకుశ రాజకీయ సంస్కృతికి ఒక ప్రజా తీర్పుగా మారబోతున్నాయి. ఒకపక్క ప్రతిపక్షాలను ఏకం చేస్తూ రాహుల్ గాంధీ వేస్తున్న వ్యూహాత్మక అడుగులు, మరొకపక్క తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రభుత్వం ప్రయోగిస్తున్న అధికార బలగాలు – ఈ రెండింటి మధ్య నలిగిపోతున్నది మాత్రం సామాన్య పౌరుడేనని స్పష్టమవుతోంది. అవినీతి, పాతకాలపు రాచరికపు పోకడలతో కూడిన రాజకీయాలకు పూర్తి స్వస్తి పలికి, విశాలమైన మరియు క్షమించే గుణం కలిగిన భారతీయ ఆత్మను పునరుద్ధరించడమే నేటి అత్యంత ప్రధానమైన అవసరం. ఈ అణచివేత తాండవం ముగిసిన తర్వాతే, భారత ప్రజాస్వామ్య పుస్తకంలో ఒక సరికొత్త అధ్యాయం, నూతన ఉషోదయం ప్రారంభమవుతుందని ఆశించవచ్చు.

## కళాకారులకు సమాదరణే 'పికాసో'కు నివాళి



కళాకారుడు అంటే జీవితాన్ని కళకు అర్పించిన మహామనీషి. పుట్టుకతోనే కొందరు సృజనశీల కళాకారులుగా ప్రకటితం అవుతారు. సృజన ప్రదర్శన ఓ అద్భుత కళ. మన నిత్య జీవితంలో ఎందరో కళాకారులు మన చరిత్రను, సంప్రదాయ కళలను సుసంపన్నం చేస్తూ చూపరులకు వీక్షణ, వీనుల విందులను వడ్డిస్తున్నారు. పెయింటర్స్, సంగీతకారులు, నాట్యకారులు, శిల్పులు, ఫోటోగ్రాఫర్లు, గాయకులు, రచయితలు, నటులు, డిజిటల్ కళాకారులు లాంటి ప్రత్యేక వర్గానికి చెందిన కళాకారులు తమ జీవితాలను కళలకు అంకితం చేసి ప్రపంచ మానవాళి మహోన్నత మన్ననలు పొందుతున్నారు. ప్రపంచానికి అందాలను అద్దే విలక్షణ నైపుణ్య ఆస్తులు మన కళాకారులు. గతాన్ని వర్తమానానికి అనుసంధానం చేసే వీరులు. వాస్తవాలను తవ్వి తీసే నేర్పరులు. సంస్కృతి వారసత్వాలను రేపటి తరానికి అప్పగించే నిస్వార్థ సేవకులు. గత చరిత్రను మన కళ్ల ముందుంచే ధీరులు. వివిధ వర్గాల ప్రజలను ఏకం చేసే శక్తివంతులు. అనేక అవలక్షణాల కలికాలంలో కళాకారులు మాత్రమే మనకు మనశ్శాంతిని ప్రసాదించే మహానుభావులుగా కళాకారులు వెలకట్టలేని సేవలను అందిస్తున్నారు, తమ తర్వాత తరాన్ని కూడా తయారు చేస్తున్నారు.

# ఏది అనుమానాస్పదం?

పదిహేను మాసాల క్రితం అనుమానాస్పద పరిస్థితుల్లో ఉపరాష్ట్రపతి పదవి నుండి హఠాత్తుగా ఆరోగ్య కారణాల సాకుతో వైదొలిగిన జగదీప్ ధన్ఖడ్ ఆర్ఎస్ఎస్ దసరా ఉత్సవాల సందర్భంగా వారి వేదిక మీద కనిపించడం పెద్ద ఎత్తున చర్చకు అవకాశం కల్పించింది. ఓ పక్క బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ధన్ఖడ్ కు ఢిల్లీలో మాజీ ఉప రాష్ట్రపతి హోదాలో గృహవసతి కూడా కల్పించకుండా ఆయనని అవస్త పెడుతున్నదన్న వాదన వినబడుతుంటే బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ దసరా ఉత్సవాలకు ఆహ్వానిస్తే చర్చ జరగకుండా ఎందుకు ఉంటుంది?. అవి మామూలు దసరా ఉత్సవాలు కాదు, ఏటేటా దసరా పండగనాడు ఆర్ఎస్ఎస్ కేంద్ర స్థానమయిన నాగపూ ర్‌లో ఆ సంస్థ స్థాపక దినోత్సవం కూడా జరుగుతుంది, ఈ ఏడాది దసరానాడు మరింత ప్రాధాన్యత లభించడానికి కారణం ఆర్ఎస్ఎస్ శత జయంతి సంవత్సరపు వేడుకల ముగింపు కూడా దీనికి తోడుకావడం. ఈ దసరా నాడు నాగపుర్ లోని రేశిం బాఘ్ మైదానంలో జరిగిన ఇంత ప్రాముఖ్యత గల ఈ ఉత్సవాలకు జగదీప్ ధన్ఖడ్ ను ఆర్ఎస్ఎస్ పెద్దలు ఎందుకు విశేష అతిథిగా ఆహ్వానించినట్టు ? ఈ వేడుకల్లో నాగపూర్ కు అత్యంత ఇష్టులయిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో పాటు ముఖ్య అతిథిగా దయినిక్ జాగరణ్ దిన పత్రిక సంపాదకులు సంజయ్ గుప్తా, ఇజ్రాయెల్ కాన్సులర్ జనరల్ యానివ్ రీవాచ్, సరసన ఆర్ఎస్ఎస్ మహానేత మోహన్ భాగవత్ తో కలిసి వేదికను పంచుకున్నారు ధన్ఖడ్.అసలు కోరి పిలిపించుకుని ఉపరాష్ట్రపతిగా నియమించుకున్న ఒకప్పటి అత్యంత ఇష్టుడు జగదీప్ ధన్ఖడ్ ను మోడీ, అమిత్ షా ద్వయం ఎందుకు అంత అవమానించి బయటకు పంపించారు? ఆ ఇద్దరికి ఇష్టుడు అనడానికి ఆయన ఉప రాష్ట్రపతి కాక ముందు వెలగబెట్టిన వ్యవహారాలే కారణం . మామూలుగా ఉపరాష్ట్రపతి పదవికి ఎవరిని ఎంపిక చేస్తారు అంటే రెండు రకాల వారిని అని చెప్పుకోవచ్చు. అది రెండువేల ప ద్నాలుగు నుండి . అంతకు ముందు వచ్చిన ఉప రాష్ట్రపతులందరూ ఈ కోవ కు చెందిన వారేం కాదు . మహామేధావులు , గొప్ప నైతికత కలిగిన వారు కూడా ఉప రాష్ట్రపతులుగా పనిచేసిన వారిలో ఉన్నారు . ఉపరాష్ట్రపతి అంత ఆషామాషీ పదవేమీ కాదు .ఆ పదవిలో ఉన్నవారు రాజ్యసభ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు . రాజ్యసభ పెద్దల సభ కదా, పెద్దల సభను ఆదుపు చేసే , సరైన తోవలో నడిపించే బాధ్యత అన్నమాట . మోడీ, అమిత్ షాలు కేంద్ర ప్రభుత్వ పగ్గాలు చేపట్టాక ఇటువంటి పదవులకు రాజకీయంగా ఇక పై క్రియాశీలకంగా ఉంటే తమకు ఇబ్బందిగా తయారవుతారనుకున్న వారిని లేదా తమకు అత్యంత విధేయులుగా నడుచుకునే వారిని నియమించడం మొదలైంది. జగదీప్ ధన్ఖడ్ జనతాదళ్ , కాంగ్రెస్ పార్టీ ల మీదుగా బీజేపీలోకి వచ్చి చేరాక మోడీ రెండవసారి ప్రధానమంత్రి అయిన వెంటనే రెండువేల పందొమ్మిదిలో పశ్చిమ బెంగాల్ గవర్నర్ గా నియమితుడైనాక తక్కువ విధేయతేమి ప్రదర్శించ లేదు . అక్కడి రాష్ట్ర ప్రభుత్వంతోనూ అప్పటి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తోనూ అనేక మార్లు ఘర్షణ లకు దిగారు . గవర్నర్ పదవిలో ఉంటూ పలుమార్లు ట్విట్టర్ ద్వారా, ప్రచార ప్రసార మాధ్యమాల ద్వారా రాజకీయ అంశాల మీద వివాదాస్పద వ్యాఖ్యలు చేసే వారు పశ్చిమ బెంగాల్ అసలైన ప్రతిపక్ష నాయకుడు అని ఆయనను తృణమూల్ కాంగ్రెస్ ఎద్దేవా చేసే దశకు ఆయన రాజకీయ వ్యాఖ్యలు హద్దులు మీరాయి . అనైతికమైన , జుగుప్సాకరమైన పద్ధతుల్లో తన పేరును పలు సందర్భాలలో ఉచ్చరిస్తున్నారన్న కారణం చేత ధన్ఖడ్ ను మమతా బెనర్జీ ఎక్స్ లో బ్లాక్ కూడా చేశారు. ఒక ముఖ్య మంత్రి తన రాష్ట్ర గవర్నర్ నే బ్లాక్ చేసారంటే విబేధాలు ఏ స్థాయి కి పోయి ఉంటాయో అర్థం చేసుకోవొచ్చు . అంతటి విధేయుడైన ధన్ఖడ్ ను రెండువేల ఇరవై రెండులో ఉపరాష్ట్రపతి పదవికి పోటీలో నిలబెట్టినప్పుడు బీజేపీ ఆయనను కిసాన్ పుత్ర



అని ఆకాశానికి ఎత్తేసింది . ఆయన నామినేషన్ దాఖలుకు స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకులు పెద్ద ఊరేగింపుగా వెళ్లారు . మూడు సంవత్సరాలు గడవక ముందే ఎందుకు ఈ ముచ్చట ముగిసిపోయిందో మరి . ఆయన ఉపరాష్ట్రపతి పదవికి అనుమానాస్పద రీతిలో రాజీనామా చేశారు.వాళ్లు ఎందుకు పంపించారు ? ఆర్ఎస్ఎస్ ఎందుకు ఇంత విశిష్ట ఘట్టంలో ఆయనను మళ్లీ తన వేదిక మీదకు ఆహ్వానించింది ? కొంతకాలంగా బయట చర్చ జరుగుతున్నట్టు బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఆర్ఎస్ఎస్ కు పొసగడం లేదా? ఈ సమయంలో ధన్ఖడ్ ను ఆహ్వానించడం ఆర్ఎస్ఎస్ తన ఆధిపత్యాన్ని చాటుకోవడానికి చేసిన ప్రయత్నంగా సంఘ్ వర్గాలు భావిస్తున్నాయి. గత కొన్నిఏళ్ళుగా ఆర్ఎస్ఎస్ మీద బీజేపీదే పై చేయిగా మారిందన్న అపోహను ధన్ఖడ్ కు ఆహ్వానం పలకడంతో తొలగించినట్టు అయిందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి . గత కొద్ది సంవత్సరాలు గా ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్యాపదేశంగానే అయినా చేస్తున్న కొన్ని ప్రకటనలు కేంద్రం లో అధికారం లో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకత్వానికి చురకలు అంటించే విధంగానే ఉంటూ వొచ్చాయి . గత సంవత్సరం దసరా వేడుకల సందర్భం గా మోహన్ భాగవత్ తన ప్రసంగం లో మణిపూర్ రాష్ట్రం లో మత కల్లోలాల పట్ల తన ఆందోళన వ్యక్తం చేసారు. ఒక సంవత్సర కాలం గడిచాక కూడా ఆ రాష్ట్రం శాంతి నెలకొనే పరిస్థితుల కోసం ఎదురు చూడాల్సి వొస్తున్నది అని ఆయన చేసిన వ్యాఖ్యానాన్ని కేంద్ర ప్రభుత్వం అక్కడి పరిస్థితిని చక్కదిద్దేందుకు సరయిన రీతిలో పని చెయ్యలేదన్న అర్థం స్ఫురించే విధంగా ఉంది . ఈ ప్రకటన తరువాతనే మోడీ మొదటి సారి మణిపూర్ లో పర్యటించారు.ఇంకో సందర్భంలో మోహన్ భగవత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వైఖరిని ఎత్తి చూపుతున్నట్టు గా ప్రజాస్వామ్యం లో ప్రతిపక్షాన్ని ప్రతిపక్షంగానే చూడాలి తప్ప దేశద్రోహులుగా కాదు అంటారు . ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వయసు 75 ఏళ్ళకు సమీపిస్తున్న తరుణంలో ఆ వయసు రాగానే అందరూ పదవీ విరమణ చెయ్యాలన్నది ఆర్ ఎస్ ఎస్ నిబంధన అన్న మోహన్ భగవత్ తరువాత మళ్ళీ ఏ కారణం చేతనో అట్లా అనలేదని సవరించుకోవడానికి మధ్యన మోడీ ఒక సారి నాగపూర్ సందర్శించారనే వార్తలు కూడా వొచ్చాయి. ఆర్ ఎస్ ఎస్ అధినేత అనుసరించిన అటువంటి ధోరణి కొనసాగింపుగానే ధన్ఖడ్ ను ఆహ్వానించడం జరిగిందేమో.కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చెయ్యడానికి ఏదయినా కుట్ర జరిగిందా ? ఆ కుట్ర ను అమెరికా నుండి కొన్ని విదేశీ శక్తులు అప్పటి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ ద్వారా అమలు చేయ్యాలనుకున్నాయా? ఆ కుట్ర లో అనీల్ అంబాని అనే వ్యాపార వేత్త కూడా ఉన్నాడా?. ఇదంతా తెలిసినందుకే ధన్ఖడ్ చేత మోడీ అంత హడావుడిగా రాజీనామా చేయించారా? ధన్ఖడ్ రాజీనామా తరువాత ఇటువంటి కథ ఒకటి పెద్ద ఎత్తున ప్రచారం లోకి వొచ్చింది.అదే నిజం అయి ఉంటే ధన్కడ్ ను ఆర్ ఎస్ ఎస్ తన సభలకు విశిష్ట అతిధి గా ఎందుకు ఆహ్వానిస్తుంది ? మోడీ అంటే ఆర్ ఎస్ ఎస్ కు గిట్టడం లేదనే అనుకుందాం. ఆయనను పదవిలో నుండి దించేసి తమ మాట వినే , తమ బాటలో నడిచే ఇంకో విధేయుడిని చూసుకుంటుంది కానీ తమ బద్ధ శత్రువు రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రిని చెయ్యడానికి మోడీని దింపే కుట్ర లో భాగస్తుడయితే ధన్ఖడ్ ను ఎందుకు దగ్గరికి రానిస్తుంది ? విదేశీ శక్తుల కుట్ర సంగతేమో కానీ , ఆర్ ఎస్ ఎస్ కు మోడీ నచ్చడం లేదనీ , అదానీకి మాత్రమే లాభం చేస్తున్నందు వల్ల మోడీ అంటే దేశం లోని వ్యాపార వర్గాలన్నిటికీ ఆయన అంటే పడటం లేదనీ , జగదీప్ ధన్ఖడ్ ను కలిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయనీ అనిల్ అంబాని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకు చెప్పారనీ , ఆ తరువాత చంద్ర బాబు నాయుడు కుమారుడు లోకేష్ ధన్ఖడ్ ను కలుసుకున్నారనీ ఆంధ్ర ప్రదేశ్ లో అత్యంత విశ్వసనీయత కలిగిన ఒక జిల్లా పత్రిక కథనం.ఇదంతా తెలిసి మోడీ చంద్రబాబు నాయుడు ను పిలిచి నిలదీస్తే అటువంటిదేమీ లేదనీ ఇంకో సారి జరగకుండా చూసుకుంటామని ఏదో పొంతన లేని సమాధానం చెప్పి తప్పించుకున్నారని , అప్పటి నుండే చంద్ర బాబు మోడీ భజన మరింత శృతి మించిందనీ యూ ట్యూబ్ చానళ్ళలో వార్తలొచ్చాయి . ఇటువంటి వార్తలు నిజాలని నిర్ధారించడానికి అవకాశం లేదు . బహిరంగంగా జరిగే వాటిని కుట్రలు అనరు కదా , కుట్రలు రహస్యంగానే జరుగుతాయి . అవి నిర్ధారణ కావు . అంత మాత్రాన నిజం కావనీ అనుకోవలసిన పనిలేదు రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చెయ్యడానికి విదేశీ శక్తులు కుట్ర పన్నడం కాదు కానీ మోడీ ని దింపడానికి మాత్రం ప్రయత్నాలు జరిగాయని ఆ క్రమంలోనే ధన్ఖడ్ ఉద్యోగానికి ఎసరు వచ్చిందనీ అనిపిస్తున్నది . మొన్న దసరా నాటి నాగపూర్ వేదిక మీద ధన్ఖడ్ ప్రత్యక్షం కావడం తో ఆర్ ఎస్ ఎస్ ఏమన్నా ఈ ప్రయత్నం లో భాగస్వామి అయిందా అన్న అనుమానాలు కూడా రావొచ్చు .గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు ఈ మొత్తం కుట్ర లో చంద్ర బాబు నాయుడు కు ఆయన కుమారుడు లోకేష్ కు ఎటువంటి సంబంధం లేదని చెప్పుకోవడం కోసం ఓ సంవత్సరం గడిచిపోయాక , భూమి ఉన్నంత కాలం బాబే ముఖ్య మంత్రి గా ఉండాలి , మిగతా రాజకీయ పార్టీలన్నీ నాశనం అయిపోవాలి అని శాపనార్థాలు పెట్టె ఒక పత్రికా పిల్లి ధన్ఖడ్ వెనుక అసలు కథ అని ఈ విదేశీ కుట్ర కథ ను మొదటి పేజి లోకి తెచ్చింది. చంద్ర బాబు నాయుడు కు కుట్రలు కుతంత్రాలు తెలియవు , పైగా ఆయనే మోడీ ని ఈ విషయం లో హెచ్చరించాడు అని కూడా ఆ పత్రిక రాసుకొచ్చింది . అయితే లోకేష్ ఎన్నడూ ధన్ఖడ్ ను కలవలేదని చెప్పేందుకు తెగ ప్రయత్నించి దొరికిపోయింది .

అదే పత్రిక గత ఏడాది జూన్ 18న, అంటే ధన్ఖడ్ రాజీనామా కు కొద్ది రోజుల ముందు లోకేష్ ఆయనను ఢిల్లీ లో కలిసిన ఫోటో తన పత్రిక లో కూడా ప్రచురించిన విషయం మరిచి పోయింది. ఇంతకు ఏది అనుమానాస్పదం? జగదీప్ ధన్ఖడ్ విదేశీ శక్తులతో కలిసి మోడీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేయడానికి ప్రయత్నించడమా? ఎన్డీఏ భాగస్వామిగా ఉంటూనే చంద్రబాబు నాయుడు ఆయన కుమారుడు లోకేశ్ నాయుడు మోడీ ప్రభుత్వాన్ని అస్థిరత్వం పాల్జేసేందుకు అనీల్ అంబానీ ద్వారా ధన్ఖడ్ ను చేరుకునేందుకు ప్రయత్నించడమా? చంద్ర బాబు నాయుడు ను ఆయన కుమారుడిని కాపాడుకునేందుకు పత్రికా పిల్లి వండి వార్చినది కట్టు కథా ? ఈ ప్రచారా లన్నిటినీ పటాపంచల్ చేస్తూ ధన్ఖడ్ మనవాడే అని ఆరెస్ఎస్, బీజేపీ సమూహాలకు సంకేతాలు పంపేందు కు ఆయనను నాగపూర్ దసరా ఉత్సవాలకు ఆహ్వానించడమా?.

## లోపాల ఆసరాతో 'సైబర్' దోపిడీ

హైదరాబాద్ లోని ఒక నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బిఎఫ్‌సి) కంప్యూటర్ వ్యవస్థ లోని లోపాలను ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్లు సుమారు రూ. 3.34 కోట్లను అక్రమంగా బదిలీ చేయడం సంచలనం కలిగించింది. ఈ అక్రమ వ్యవహారం సమాచారం సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు అందిన తర్వాత కేవలం రూ. 40 లక్షలను మాత్రమే నిలిపివేయగలిగారు. కంపెనీకి చెందిన కంప్యూటర్ వ్యవస్థలు లేదా ఎపిఐలు (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేసెస్) అనుమతి లేకుండా అనుసంధానం అయి ఉండవచ్చని, లేదా వాటి లోని లోపాలను దుర్వినియోగం చేసి ఉండవచ్చని, ఆ విధంగా అనధికారికంగా డబ్బు బదిలీలు జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఎపిఐ అనేది రెండు సాఫ్ట్‌వేర్ వ్యవస్థలు పరస్పరం సమాచారాన్ని మార్పిడి చేసుకోవడానికి, నిర్దిష్ట పనులను నిర్వహించడానికి ఉపయోగించే సాంకేతిక మార్గం.అలాంటి వ్యవస్థ లోకి



అనధికారికంగా ప్రవేశిస్తే తగిన భద్రతా నియంత్రణలు ఉండవు సరికదా, చెల్లింపులు దుర్వినియోగమవుతాయి.ఈ ఎన్‌బిఎఫ్‌సి కంప్యూటర్ సిస్టమ్ లాగ్‌లు, ఎపిఐ లాగ్‌లు, బ్యాంకు స్టేట్‌మెంట్లు, లావాదేవీల రికార్డులు, కంపెనీ అంతర్గత నివేదికలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ సంఘటన నుంచి ఫైనాన్స్ కంపెనీలు, బ్యాంకులు, డిజిటల్ చెల్లింపుల సంస్థలు ఎలాంటి భద్రత పాటించాలో తెలుసుకోవలసి ఉంది. ఎపిఐ భద్రత, బహుళ స్థాయి ధ్రువీకరణ, ఒక్కసారిగా జరిగే అసాధారణ లావాదేవీలపై నిరంతర పర్యవేక్షణ , నియంత్రణ వ్యవస్థలను బలోపేతం చేయడం ముఖ్యం. ఇలాంటి సైబర్ నేరాలు ఇటీవల పెరిగాయని గూగుల్ థ్రెట్ ఇంటెలిజెన్స్ గ్రూపు నిపుణులు కొద్ది రోజుల క్రితం హెచ్చరించిన సంగతి ఇప్పుడు గుర్తు తెచ్చుకోవలసి ఉంటుంది. ప్రముఖ కంపెనీల ఎఐ సేవల లాగిన్ వివరాలను దొంగిలించి, కార్పొరేట్ సర్వర్ల లోకి చొరబడి, వాటి కంప్యూటింగ్ సామర్థ్యాలను వినియోగించుకుంటున్నారని గూగుల్ హెచ్చరించింది. ఇక్కడ హైదరాబాద్‌లో కూడా ఎన్‌బిఎఫ్‌సి కంప్యూటర్ వ్యవస్థ లోపాలే సైబర్ నేరగాళ్లకు ఆసరా అయ్యాయి.

# హైవేపై ఢీకొన్న కాన్వాయ్‌లోని వాహనాలు- రాహుల్ గాంధీకి తప్పిన పెను ప్రమాదం

**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉత్తర్?ప్రదేశ్‌లో త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లోని కొన్ని వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై సోమవారం ఉదయం ఈ ఘటన జరిగింది. రాహుల్ గాంధీ సురక్షితంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఆయన ప్రయాణిస్తున్న వాహనానికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పరువునష్టం కేసులో కోర్టుకు హాజరయ్యేందుకు రాహుల్ గాంధీ సోమవారం ఉదయం లఖ్?నవూ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో సుల్తాన్‌పూర్‌కు బయల్దేరారు. ఈ ప్రయాణంలో పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఆయన కాన్వాయ్‌లోని వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉదయం సుమారు 10.15 గంటల సమయంలో కాన్వాయ్‌లో ముందు వెళ్తున్న ఓ ప్రైవేటు వాహనం అకస్మాత్తుగా బ్రేకులు వేసింది. దీంతో వెనుక వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో




కాన్వాయ్‌లోని కొన్ని కార్లు ప్రమాదానికి గురయ్యాయి. చివర్లో ఉన్న వాహనాలతో పాటు ఓ అంబులెన్స్ కూడా ఢీకొన్నట్లు సమాచారం. ఈ వాహనాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు, భద్రతా సిబ్బంది ఉన్నారు. కొందరికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. అయితే, పెద్దగా గాయాలైనట్లు సమాచారం లేదని పోలీసులు తెలిపారు. కాన్వాయ్‌లోని కొన్ని వాహనాలు మధ్యలో వచ్చి చేరాయని, వాటిలో పొరుగున ఉన్న అమేథీ జిల్లాకు చెందిన కాంగ్రెస్ కార్య కర్తలు కూడా ఉన్నారని పోలీ సులు వెల్లడించారు. ప్రమాదం జరిగిన వెంటనే పరిస్థితిని పరిశీలించారు. రాహుల్ గాంధీ సురక్షితంగా ఉండటంతో ఆయన ప్రయాణాన్ని కొనసాగించారు. ఉదయం సుమారు 11.15 గంటలకు సుల్తాన్‌పూర్ కోర్టుకు చేరుకున్నారు. ఈ ఘటనతో రాహుల్ గాంధీ కోర్టు పర్యటనపై కొంతసేపు ఉత్కంఠ నెలకొన్నప్పటికీ, ఆయన సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడంతో ఆందోళన తొలగింది. కాన్వాయ్‌లో వాహనాలు ఢీకొన్న ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.రాహుల్ గాంధీ సుల్తాన్‌పూర్ కోర్టుకు వెళ్లడానికి కారణం 2018లో నమోదైన పరువునష్టం కేసు. అప్పట్లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీ అప్పటి జాతీయ అధ్యక్షుడు అమిత్ షాపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఆ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని ఆరోపిస్తూ విజయ్ మిశ్రా అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. విజయ్ మిశ్రా అప్పట్లో స్థానిక జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడిగా పనిచేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగానూ ఉన్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలతో తమ పార్టీ నేతకు అవమానం జరిగిందని పేర్కొంటూ ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ కేసు 2018 నుంచి కొనసాగుతోంది.కేసులో తీర్పు వెలువడనున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ కోర్టుకు హాజరయ్యారు. ఫిర్యాదుదారు విజయ్ మిశ్రా తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించిన తీరుపై నమ్మకం ఉందని తెలిపారు. మరోవైపు, రాహుల్ గాంధీకి న్యాయవ్యవస్థపై గౌరవం ఉందని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ చెప్పారు. రాజ్యాంగంపై నమ్మకంతోనే ఆయన కోర్టుకు హాజరయ్యారని పేర్కొన్నారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలను సరైన సందర్భంలో చూడలేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆరాధనా మోనా మిశ్రా కూడా న్యాయవ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు.

# సీఎంఆర్ఎల్ కేసు: పినరయి విజయన్ కుటుంబానికి సుప్రీంకోర్టులో ఊరట

**కేరళ :** సీఎంఆర్ఎల్-ఎక్సాలాజిక్ అవినీతి కేసులో కేరళ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేత పినరయి విజయన్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. విజయన్, ఆయన కుమార్తె వీణ, అల్లుడు పీఏ మహమ్మద్ రియాస్‌లపై కేరళ విజిలెన్స్ విభాగం చేస్తున్న దర్యాప్తుపై వారం రోజుల పాటు స్టే విధిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఈరోజు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.దసరా సెలవుల సందర్భంగా ప్రత్యేకంగా సమావేశమైన జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఎఫ్ఐఆర్‌ను సవాలు చేసేందుకు పిటిషనర్లకు అవకాశం నిరాకరిస్తూ కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు పక్కనపెట్టింది. ఈ కేసులో వారం రోజుల్లోగా హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించి అప్పీల్ చేసుకునేందుకు వారికి అనుమతి ఇచ్చింది.కోచిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) నుంచి వీణకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ సంస్థకు ఎలాంటి సేవలు అందించకుండానే రూ. 2.78 కోట్లకు పైగా అక్రమంగా చెల్లింపులు జరిగాయనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. ఈడీ ఇచ్చిన సమాచారం ఆధారంగా కేరళ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ బ్యూరో (వీఏసీబీ) ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.



# హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర.. కాంగ్రెస్ ర్యాలీకి మరుసటి రోజే బీజేపీ కౌంటర్!



**న్యూ ఢిల్లీ :** తెలంగాణలో ఓట్ల తొలగింపు అంశంపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ పోరు మరింత వేడెక్కుతోంది. నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించనున్న 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి మరుసటి రోజే హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర చేపట్టనుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నవంబర్ 2న ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 'లోక్‌తంత్ర బచావో - అరాజకతా హటావో' (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి - అరాచకాన్ని అడ్డుకోండి) నినాదంతో ఈ యాత్ర నిర్వహించనున్నట్లు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వెల్లడించారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని రామచందర్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానంగా ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారన్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రామచందర్‌రావు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి తనతో కలిసి రావాలని, అక్కడ ఓటర్ల జాబితా నుంచి ఎన్ని పేర్లు తొలగించారో పరిశీలిద్దామని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు ఆధారాలున్న కనీసం పది మంది ఓటర్ల వివరాలను చూపించాలని తెలంగాణ కాంగ్రెస్ మంత్రులను కోరారు.

# జ్ఞానేశ్ కుమార్ కోసం మోదీ సర్కార్ అన్ని రకాల ఎత్తుగడలు వేస్తోంది

**న్యూ ఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ మరోసారి విమర్శలు గుప్పించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని రకాల మార్గాలను ఉపయోగిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.ఓటు చోరీకి సంబంధించి అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయని ఖర్గే అన్నారు. అయినప్పటికీ జ్ఞానేశ్ కుమార్‌కు రక్షణ కల్పించేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్ వివరాలను సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద కోరితే, ఎన్నికల సంఘం వాణిజ్య రహస్యాలు అనే కారణంతో సమాధానం ఇవ్వడానికి నిరాకరించిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పారదర్శకత అవసరమని డిమాండ్ చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో 16.18 లక్షల ఫామ్-6 దరఖాస్తులకు సంబంధించిన వివరాలను బహిరంగంగా వెల్లడించలేదని ఆరోపించారు. పిలిభిత్ జిల్లాలో 10,470



మంది ఓటర్ల రికార్డుల్లో అవకతవకలు గుర్తించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8 దరఖాస్తులపై విచారణకు ఆదేశించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. ఓటరు జాబితాల్లో కొత్తగా పేర్లు చేర్చడం, తొలగించడం, వివరాల్లో మార్పులు చేయడం వంటి ప్రక్రియల్లో ఈ ఫారాలు కీలక పాత్ర పోషిస్తాయి.మరోవైపు, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయంటూ ప్రధాని మోదీని కాంగ్రెస్ లక్ష్యంగా చేసుకుంది. దీపావళికి ముందు ఆహార పదార్థాలు, డ్రై ఫ్రూట్స్ ధరలు పెరగడం సామాన్య కుటుంబాల బడ్జెట్‌పై ప్రభావం చూపుతోందని జైరాం రమేశ్ అన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ను ప్రస్తావించిన ఓ మీడియా కథనాన్ని ఆయన ఎక్స్‌లో పంచుకున్నారు. కొన్ని ఆహార పదార్థాల ధరలు నిరంతరం పెరుగుతున్నాయని, దీంతో కుటుంబాల ఖర్చులు అధికమవుతున్నాయని ఆ కథనం పేర్కొన్నట్లు తెలిపారు. జీడిపప్పు, యాలకుల ధరలు కూడా పెరిగాయని వెల్లడించారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ద్రవ్యోల్బణం పెరుగుతోందని జైరాం రమేశ్ పేర్కొన్నారు. గత నాలుగు నెలల్లో ఉల్లిపాయల ధరలు 85 శాతం, చక్కెర ధరలు 34 శాతం పెరిగాయని ఆయన తెలిపారు. గత నెలలోనే టమాటాల ధరలు 8.5 శాతం, కందిపప్పు ధరలు 3.5 శాతం, శనగపప్పు ధరలు 3.1 శాతం పెరిగాయని పేర్కొన్నారు. దీపావళికి ముందు కిలో బాదం ధర రూ.1,300కు చేరిందని, పచ్చి యాలకుల ధర కిలోకు రూ.300 మేర పెరిగిందని ఆయన ఆరోపించారు. ఈ ధరల పెరుగుదలతో పండుగ జరుపుకోవాలా? కుటుంబ ఖర్చులను ఎలా నిర్వహించాలా? అనే సందిగ్ధంలో సగటు కుటుంబాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు.

# 'ఇది కాంగ్రెస్ సైద్ధాంతిక పతనాన్ని ప్రతిబింబిస్తోంది'

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం తీవ్రంగా ఖండించారు. బిహార్ పట్నాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యాఖ్యలు దేశంలోని కోట్ల మంది ప్రజల మనోభావాలను గాయపరిచాయని తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కేవలం రాజకీయంగానే కాకుండా, సిద్ధాంతపరంగా కూడా పతనమైందని విమర్శించారు."సిద్ధాంతపరమైన విభేదాలను వ్యక్తిగత దూషణలుగా మార్చడం, రాజకీయ భిన్నాభిప్రాయాలను అసభ్యకరమైన భాష స్థాయికి దిగజార్చడం, ప్రధాని కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకోవడం వంటివి కాంగ్రెస్ పార్టీలోని నిరాశా నిస్పృహలను, సిద్ధాంతపరమైన దివాళాకోరుతనాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇది కేవలం ఒక వ్యక్తిని లేదా ఒక కుటుంబాన్ని అవమానించడమే కాదు. భారతీయ రాజకీయాల పవిత్రతపై చేసిన దాడిగా నేను భావిస్తున్నాను. రాజకీయ విభేదాలు ఉండవచ్చు, కానీ ఇలాంటి ప్రవర్తన ఏ పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా విపక్షంగా ఉండవచ్చు, విధానాలను ప్రశ్నించవచ్చు, ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు. కానీ వ్యక్తిగత హద్దులను దాటకండి. నేడు కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయంగానే కాకుండా, నా దృష్టిలో సైద్ధాంతికంగా కూడా




క్షీణించింది. ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తూ ఉంటారు. సరైన సమయం వచ్చినప్పుడు తగిన సమాధానం చెబుతారని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్‌కు నేను ఒక విషయం స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. ఇటువంటి వ్యాఖ్యల వల్ల ప్రధానమంత్రి మోదీ ఏమాత్రం ప్రభావం కారు, అలాగే ప్రజలకు సేవ చేయాలనే ఆయన సంకల్పం కూడా ఏమాత్రం బలహీనపడదు."
మల్లిఖార్జున ఖర్గే ఉన్నత పదవిలో ఉన్నందున, ఆయన ప్రజా జీవితంలో మరింత గంభీరతను, సంయమనాన్ని, గౌరవాన్ని బాధ్యతాయుతమైన ప్రవర్తనను ప్రదర్శిస్తారని ఆశిస్తున్నట్లు రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. తమ తప్పును అంగీకరించి క్షమాపణలు చెప్పే బదులు, ఖర్గే చేసిన వ్యాఖ్యలను సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ తీరును తీవ్రంగా విమర్శించారు. "ఈ వ్యాఖ్యలు ఏదో ఒక సాధారణ పార్టీ కార్యకర్తనో లేదా చిన్న స్థాయి నాయకుడో చేయలేదు. దేశంలోనే అత్యంత పురాతన రాజకీయ సంస్థ అని చెప్పుకునే ఒక పార్టీకి జాతీయ అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి చేశారు. తన ప్రవర్తన ద్వారా కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్లాది మంది దేశస్థుల మనోభావాలను గాయపరిచారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అక్కడితో ఆగకుండా, ఖర్గే మాటలను సమర్థించుకునే ప్రయత్నం చేస్తూ ప్రజల మనోభావాలను మరింతగా గాయపరుస్తోంది. చేసిన తప్పును అంగీకరించి విచారం వ్యక్తం చేయడానికి బదులుగా, కాంగ్రెస్ పార్టీ ఈ వ్యాఖ్యలను సమర్థించుకుటుంది. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడే స్వయంగా ఇటువంటి భాషను ఉపయోగించడం, ఆయన పదవికి ఉన్న గౌరవాన్ని తగ్గించడమే కాకుండా, కాంగ్రెస్?లోని రాజకీయ సంస్కృతిపైనే తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది." అని ఖర్గే అన్నారు.

# జమ్మర్మీలో అగ్నిప్రమాదం.. 15 దుకాణాల దగ్ధం



**జమ్ము:** నగరంలో జమ్ము రైల్వే స్టేషన్ సమీపంలోని శివ మార్కెట్‌లో ఆదివారం రాత్రి ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 15 దుకాణాలు కాలి బూడిదయ్యాయి. ప్రమాద స్థాయి తీవ్రంగా ఉండడంతో మంటలు చాలా వేగంగా వ్యాపించాయి. దీంతో కొన్ని నిమిషాల వ్యవధిలోనే దుకాణాలు కాలిపోయాయి. దీంతో వందల మంది దుకాణదారులు తమ జీవనాధారాన్ని కోల్పోయారు. ప్రమాదం జరిగిన తర్వాత మార్కెట్ ప్రాంతం నుంచి నల్లని దట్టమైన పొగలు ఆకాశాన్ని కమ్మేశాయి. ఇరుకైన ఆ వాణిజ్యం ప్రాంతం ద్వారా కొన్ని కిలోమీటర్ల వరకు ఆ పొగలు వ్యాపించాయి. ప్రమాదం గురించి తెలుసుకున్న ఫైర్, ఎమర్జెన్సీ సర్వీస్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.ప్రమాదానికి కారణాలు తెలియరాలేదని అధికారులు తెలిపారు. అయితే, షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్నిప్రమాదం సంభవించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోయినా.. 15 దుకాణాలు కాలిపోవడంతో నష్టం కోట్లలో ఉంటుందని భావిస్తున్నారు. ఉన్నట్టుండి మంటలు చెలరేగాయని ప్రత్యక్ష సాక్షులు చెప్పారని అధికారులు వెల్లడించారు. శివ మార్కెట్‌లో కొన్ని వందల దుకాణాలు, లాడ్జీలు ఉన్నాయి. సీనియర్ పోలీస్, సివిల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఫైర్ సిబ్బంది కొన్ని గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.

# మా దేశంలో అస్థిరతకు భారత్ కుట్ర: అజిత్ డోభాల్‌పై పాకిస్థాన్ ఆరోపణలు

**న్యూఢిల్లీ:** భారత్ తమ దేశంలో అస్థిరతను సృష్టించేందుకు ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తోందని పాకిస్థాన్ తీవ్ర ఆరోపణలు చేసింది. లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్)లో జరిగిన ఓ కార్యక్రమంలో పాకిస్థాన్ నేషనల్ కమాండ్ అథారిటీ సలహాదారు, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ మజర్ జమిల్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 13న ఆయన చేసిన ప్రసంగానికి సంబంధించిన పూర్తి వివరాలు, రికార్డింగ్ తాజాగా బయటకు రావడంతో ఈ అంశం మరోసారి చర్చనీయాంశమైంది."దక్షిణాసియాలో అణు నిరోధకత, వ్యూహాత్మక స్థిరత్వం" అనే అంశంపై ప్రసంగించిన మజర్ జమిల్.. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్‌ను ప్రస్తావిస్తూ "డోభాల్ డాక్ట్రిన్"ను అమలు చేస్తూ పాకిస్థాన్‌ను బలహీనపరిచేందుకు భారత్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి ఉగ్రవాద సంస్థలకు భారత్ మద్దతిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో ముక్తి వాహినికి, 1980లలో ఎల్టీటీఈకి భారత్ మద్దతు ఇచ్చిందని, అలాగే 2001-2014 మధ్య ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దులో అనేక కాన్సులేట్లను నడిపిందని ఆయన చారిత్రక ఉదాహరణలను ప్రస్తావించారు.

# భారత్‌తో కీలక అంశాల్లో అసాధారణ ఏకాభిప్రాయం

**న్యూఢిల్లీ:** భారత్, అమెరికా మధ్య కొన్ని అంశాల్లో విభేదాలు ఉన్నప్పటికీ.. రెండు దేశాల జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన కీలక విషయాల్లో అసాధారణ ఏకాభిప్రాయం ఉందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. ప్రపంచ రాజకీయాలు, వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం, భద్రత వంటి అంశాల్లో ఇరు దేశాల భాగస్వామ్యం 21వ శతాబ్దపు ప్రపంచ గతిని ప్రభావితం చేయగలదని పేర్కొన్నారు. ముంబైలో మంగళవారం నిర్వహించిన 'ఫ్రీడమ్ 250' కార్యక్రమంలో పాల్గొన్న రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు.
భారత్ వంటి భారీ దేశంతో అమెరికాకు ఉన్న సంబంధాలు ఎంతో కీలకమని, కొన్ని అంశాల్లో విభేదాలు ఉన్నంత మాత్రాన మొత్తం భాగస్వామ్యాన్ని తక్కువగా అంచనా వేయకూడదని రూబియో అభిప్రాయపడ్డారు. భారత్ శక్తిమంతమైన, ప్రభావవంతమైన, అభివృద్ధి చెందిన దేశమని రూబియో ప్రశంసించారు. అమెరికాకు భారత్ బలమైన భౌగోళిక రాజకీయ



భాగస్వామి అని పేర్కొన్నారు. వ్యక్తిగత గౌరవం, ప్రజాస్వామ్య సూత్రాలు, చట్టబద్ధ పాలన వంటి అంశాల్లో రెండు దేశాలకు ఉమ్మడి విలువలు ఉన్నాయని చెప్పారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు దగ్గరగా ఉన్నాయని రూబియో తెలిపారు. పరిష్కరించాల్సిన కొన్ని అంశాలు మాత్రమే మిగిలి ఉన్నాయని చెప్పారు .ఏ రెండు దేశాలూ ప్రతి అంశంలోనూ ఒకే అభిప్రాయంతో ఉండలేవని రూబియో అంగీకరించారు . అయితే, జాతీయ ప్రయోజనాలను ప్రభావితం చేసే ప్రధాన అంశాల్లో భారత్, అమెరికా మధ్య ఉన్న సారూప్యతే తమ సంబంధాలకు బలమని స్పష్టం చేశారు. కాగా, ప్రపంచ వ్యవస్థలో మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, రక్షణ, సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకోవడం కీలకమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. రాబోయే రోజుల్లో వాణిజ్య ఒప్పందం, వ్యూహాత్మక భాగస్వామ్యంపై జరిగే చర్చలు భారత్-అమెరికా సంబంధాల భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

# దూసుకొస్తున్న 'అర్నబ్' తుఫాన్.. ప్రజలకు హోంమంత్రి అనిత సూచనలివే




**అమరావతి :** అమరావతి, అక్టోబర్ 26: బంగాళాఖాతంలో 'అర్నబ్' తుఫాన్ తీవ్రరూపం దాల్చే అవకాశం ఉన్న నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగాన్ని హోం మంత్రి వంగలపూడి అనిత అప్రమత్తం చేశారు. అధికారులతో ఎప్పటికప్పుడు తుఫాన్ గమనాన్ని హోంమంత్రి పర్యవేక్షిస్తున్నారు. (సోమవారం) అర్ధరాత్రికి తీవ్ర తుఫాన్‌గా.. రేపటికి అతి తీవ్ర తుపానుగా 'అర్నబ్' మారనుంది. ఎల్లుండి ఉదయం బాపట్ల – విశాఖ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. దీంతో వాతావరణం ప్రశాంతంగా ఉందనే అపోహలతో అలసత్వం వహించవద్దని ప్రజలకు అనిత సూచనలు చేశారు. రేపు, ఎల్లుండి అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దన్నారు.తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కి.మీ.వేగంతో గాలులు వీచే ప్రమాదం ఉందని హోంమంత్రి తెలిపారు. ప్రభావిత జిల్లాలకు ఇప్పటికే బృందాలు చేరుకున్నాయని, సోషల్ మీడియా వదంతులను నమ్మవద్దన్నారు. ఏపీఎస్‌డీఎమ్‌ఏ , ఆర్టీజీఎస్ ప్రభుత్వ అధికారిక సమాచారాన్నే పాటించాలని వెల్లడించారు. తీరప్రాంత ప్రజలు, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హోంమంత్రి అనిత సూచనలు చేశారు.అధికారులతో మంత్రి నిమ్మల టెలీకాన్ఫరెన్స్'అర్నబ్' తుఫాన్ నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులతో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, నదులు, వాగులు, కాలువల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, ఇన్‌ఫ్లోలు, అవుట్‌ఫ్లోలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నదులు, వాగులు, వంకల్లో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, నదీ పరివాహక ప్రాంతాల ప్రజలకు అవసరమైన ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని తెలిపారు.ఎక్కడా ప్రాణ, ఆస్తి, పంట నష్టం జరగకుండా, రెవెన్యూ, విపత్తు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన సిబ్బంది, యంత్రాలు, ఇతర సామగ్రిని సిద్ధంగా ఉంచాలన్నారు. కాలువలు, డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుఫాన్ పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి చేరుకునే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో భారీ వర్షాల తీవ్రత దృష్ట్యా, బుడమేరు ఛానెల్ అడ్డంకులు అన్నీ క్లియర్ చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఏలేరు రిజర్వాయర్ కుషన్ తక్కువగా ఉన్నందున, రిజర్వాయర్ కేచ్మెంట్ ఏరియా వర్షాన్ని బట్టి అప్రమత్తంగా ఉండాలంశాఖల అధికారులు సమన్వయంతో ్నారు. 2027 మార్చికి పోలవరం నిర్మాణం లక్ష్యానికి అంతరాయం కలుగకుండా, ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా పనులు జరగాలని అధికారులకు మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలు జారీ చేశారు. టెలీకాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్, అడ్వైజర్ , ఈఎన్సీ నరసింహమూర్తి, ఎస్ఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీ మున్సిపల్ ఎన్నికలు.. పోస్టల్ బ్యాలెట్‌పై ఎస్ఈసీ కొత్త మార్గదర్శకాలు




**విజయవాడ, అక్టోబర్ 26:** మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ముద్రణపై ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. పోస్టల్ బ్యాలెట్లలో అభ్యర్థుల పేర్ల ముద్రణకు సంబంధించి పాత నిబంధనలను ఎన్నికల సంఘం సవరించింది. తాజా మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థులను మూడు కేటగిరీలుగా విభజిస్తూ నిర్ణయం తీసుకుంది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఇతర అభ్యర్థులుగా విభజించింది. పోస్టల్ బ్యాలెట్ ప్యానెల్‌పై అభ్యర్థి పేరు, పార్టీ పేరును మొదట తెలుగులో, కింద ఆంగ్లంలో ముద్రించాలని ఎస్ఈసీ సూచించింది.పోస్టల్ బ్యాలెట్ పత్రాలపై ఎలాంటి ఎన్నికల గుర్తులు (సింబల్స్) ముద్రించరాదని ఎన్నికల సంఘం మరోసారి స్పష్టం చేసింది. ఏ రాజకీయ పార్టీకి చెందని స్వతంత్ర అభ్యర్థుల పేర్ల కింద తెలుగు, ఆంగ్లంలో ఇండిపెండెంట్ (×అని ముద్రించాలని పేర్కొంది. సాధారణ బ్యాలెట్ పత్రం, పోస్టల్ బ్యాలెట్ పత్రం రెండింటిలోనూ అభ్యర్థుల పేర్ల వరుసక్రమం ఒకే విధంగా ఉంటుందని రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) వెల్లడించింది.

## ప్రకాశం జిల్లా బాలిక ఘటనపై మహిళా కమిషన్ దిగ్భ్రాంతి



**ప్రకాశం జిల్లా, అక్టోబరు 26 :**
ప్రకాశం జిల్లాలోని నాగులుప్పలపాడు మండలం చదలవాడలో ఐదేళ్ల బాలికపై అత్యాచారం, ఆపై హత్యకు గురైన విషయం తెలిసిందే. బాలిక ఘటనపై ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాలిక కుటుంబాన్ని (సోమవారం) శైలజ పరామర్శించారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. చిన్నారి మృతికి కారణమైన ఘటనపై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరపాలని అన్నారు. నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాయపాటి శైలజ మాటిచ్చారు.

## నెల్లూరును దేశంలోనే నంబర్ 1 నగరంగా తీర్చిదిద్దుతాం

నెల్లూరు, అక్టోబర్ 26: రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నివాసంలో కూటమి పార్టీల నేతలు కీలక సమావేశం నిర్వహించారు. కూటమి పార్టీల మధ్య విభేదాలు ఉన్నట్టు వస్తున్న ఫేక్ ప్రచారాలపై నేతల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరును దేశంలోనే నంబర్ 1గా నగరంగా తయారు చేస్తామని అన్నారు. గత టీడీపీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో, ఇప్పుడు ఏమి జరుగుతుందో ప్రజలు బేరీజు వేసుకోవాలని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు 5 శాతం మిగిలిపోతే, గత ప్రభుత్వం వాటినీ పూర్తి చేయలేదని విమర్శించారు. 2027 జూన్ 12 నాటికి నగరంలో ఖణ+ పనులు పూర్తిచేసి, దోమలులేని నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఖజానా ఖాళీ అయినా సీఎం చంద్రబాబు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పుకొచ్చారు.నారాయణ, కోటంరెడ్డి కష్టపడి పనిచేస్తున్నారు: ఎంపీ వేమిరెడ్డికూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గమనించాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంత్రి నారాయణ పెద్ద ఎత్తున నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి ఎంతటి సమస్యనైనా పరిష్కరిస్తారని చెప్పుకొచ్చారు. నెల్లూరు అభివృద్ధికి నారాయణ, కోటంరెడ్డి కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. నగరంలో ఎక్కడికి వెళ్లినా ఎండ్ టూ ఎండ్ రోడ్లు, అద్భుతైన పార్కులు, అన్నారు. మంత్రి నారాయణ పెద్ద ఎత్తున నిధులు తెచ్చి అభివృద్ధి క్లోజ్డ్ డ్రైనేజీ కనిపిస్తున్నాయని ఎంపీ తెలిపారు.వైసీపీ నేతలు ఫేక్ ప్రచారాలు మానుకోవాలి: కోటంరెడ్డిరూరల్ పరిధిలోని 36 డివిజన్లలో 8 డివిజన్లలో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. అనేక చోట్ల వైసీపీ అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారని... డమ్మీ అభ్యర్థులే మిగిలారన్నారు. వైసీపీ నేతలు ఓటమి భయంతో కుట్ర రాజకీయాలు చేస్తున్నారని... ఎవరెన్ని కుట్రలు చేసినా, కూటమి పార్టీలదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ఫేక్ ప్రచారాలు మానుకోవాలని ఎమ్మెల్యే హితవుపలికారు. కూటమి ప్రభుత్వంలో, నెల్లూరు నగరం అనేక రకాలుగా అభివృద్ధి చెందిందని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తెలిపారు. అందరం సమష్టిగా పనిచేస్తున్నామని చెప్పారు. కూటమి అభివృద్ధి సాధ్యమని జనసేన నేత వేములపాటి అజయ్ అన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.




# సొంత ఇలాకలో వైఎస్ జగన్‌కి గట్టి షాక్

**కడప, అక్టోబర్ 26:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన అధికారం కోల్పోయ్యారు. ఆ పార్టీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది. తాజాగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయనకు గట్టి ఎదురు దెబ్బ తగులుతోంది. సొంత గడ్డ పులివెందులలో వైఎస్ జగన్‌కు టీడీపీ గట్టి ఝలక్ ఇచ్చింది. పులివెందులలో మొత్తం 40 మున్సిపల్ వార్డుల్లో 20 టీడీపీకి ఏకగ్రీవమయ్యాయి. మరో 20 వార్డులతోపాటు చైర్ పర్సన్ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి.అలాగే జిల్లాలోని కడప కార్పొరేషన్‌తోపాటు 8 మున్సిపాలిటీలను టీడీపీ కైవసం చేసుకుంది. జిల్లాలో 9కిగాను 6 మున్సిపల్ చైర్మన్ స్థానాలు టీడీపీ ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఇక కడప జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు.. రాజంపేట (టీడీపీ), ప్రొద్దుటూరు(టీడీపీ), బద్వేలు(టీడీపీ), మైదుకూరు(టీడీపీ)తోపాటు రెండు నగర పంచాయతీలు కమలాపురం(టీడీపీ), ఎర్రగుంట్ల(బీజేపీ) చైర్‌పర్సన్ పదవులను కూటమి పార్టీలు ఏకగ్రీవంగా గెలుచుకున్నాయి.రాజంపేటలో 32 వార్డుల్లో..14 టీడీపీకి, ఒకటి జనసేనకు ఏకగ్రీవమయ్యాయి. ప్రొద్దుటూరులో 52 వార్డుల్లో.. టీడీపీ అభ్యర్థులు 51చోట్ల, బీజేపీ అభ్యర్థి ఓ చోట ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బద్వేలులో 40 వార్డుల్లో టీడీపీ 35, జనసేన 2 ఏకగ్రీవంగా గెలుచుకున్నాయి. ఇద్దరు ఇండిపెండెంట్లు కూడా పోటీ లేకుండా గెలిచారు. దీంతో నవంబర్1న 39వ వార్డులో మాత్రమే ఎన్నిక జరుగనుంది.

మైదుకూరులో 32 వార్డులకు 17 చోట్ల టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 15 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. కమలాపురం నగర పంచాయతీలో 23 వార్డుల్లో.. టీడీపీ 22 ఏకగ్రీవంగా గెలుచుకుంది. ఓ వార్డులో బీజేపీ ఏకగ్రీవమైంది. ఎర్రగుంట్ల నగర పంచాయతీలో 28 వార్డుల్లో.. టీడీపీకి 17, బీజేపీకి 10 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 7వ వార్డుకు ఎన్నిక జరగనుంది. కడప కార్పొరేషన్‌లో 66 డివిజన్లున్నాయి. ఇందులో టీడీపీ 47, బీజేపీ 2, జనసేన 1 వార్డుల్లో ఏకగ్రీవమయ్యాయి. ఇక్కడ మేయర్ స్థానంతో పాటు మరో 16 డివిజన్లకు ఎన్నిక జరగనుంది.



## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నోబెల్ గ్రహీతలు రావాలి




**విజయవాడ, అక్టోబర్ 26:**
విజయవాడలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ 40వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పాల్గొని, వైద్య విద్యారంగం, ఎన్టీఆర్ సేవలు, దేశ ఆరోగ్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులపై కీలక వ్యాఖ్యలు చేశారు. విద్య, వైద్య, ఆరోగ్య, సంక్షేమ, సాంస్కృతిక రంగాలు, తెలుగు భాషాభివృద్ధికి స్వర్గీయ ఎన్టీ రామారావు చేసిన సేవల్ని కొనియాడారు. సదేశంలోనే తొలి వైద్య విశ్వవిద్యాలయాన్ని (చీ= ఎముశ్రీష్ఠ ఖఅఱజవతీంఈఎ) స్థాపించడంలో ఎన్టీఆర్ చూపిన నగరానికి తాగునీరు అందించిన ఎన్టీఆర్ దాతృత్వం, మానవతా దృక్పథం ఎంతో ప్రశంసనీయమని గుర్తుచేసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా వైద్య కళాశాలలు, సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఉపరాష్ట్రపతి గణాంకాలతో సహా వివరించారు.

## ఏబీ వెంకటేశ్వరరావుపై వ్యక్తిగత విమర్శలు చేయను



**విజయవాడ :** విజయవాడ నగర అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యాలని కూటమి మేయర్ అభ్యర్థి వంగవీటి రాధా స్పష్టం చేశారు. నగరంలో ఏ ఒక్క కుటుంబం కూడా ఇబ్బంది పడకుండా ప్రశాంత వాతావరణం కల్పిస్తామన్నారు. రాజకీయ ప్రత్యర్థి అయిన ఏబీ వెంకటేశ్వరరావు అనుభవాన్ని గౌరవిస్తానని, నగరాభివృద్ధికి ఆయన ఇచ్చే మంచి సూచనలు తప్పక స్వీకరిస్తానని తెలిపారు. నెరవేర్చలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయబోనని, విశ్వసనీయతకే కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.మరోవైపు, ఏబీ వెంకటేశ్వరరావు కూడా రాధాతో తనకు 20 ఏళ్ల పరిచయం ఉందని, ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేయబోనని ప్రకటించారు. తమ మధ్య పోటీ రాజకీయపరమైనదే కానీ, వ్యక్తిగతం కాదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి మధ్య జరిగిన ఆత్మీయ పలకరింపు.. ఎన్నికల వాతావరణంలో హుందాతనాన్ని నింపింది. నవంబర్ 1న మేయర్ ఎన్నికకు పోలింగ్ జరగనుండగా, ఫలితంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## కాకినాడకు 'అర్నబ్' తుఫాన్ ముప్పు విద్యాసంస్థలకు సెలవులు

**కాకినాడ జిల్లా, అక్టోబర్ 26:** ఏపీకి 'అర్నబ్' తుఫాన్ ముప్పు పొంచింది. రేపు రాత్రికి అతి తీవ్ర తుఫాన్‌గా మారనున్న తుఫాన్.. ఎల్లుండి బాపట్ల – విశాఖ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హరిందర ప్రసాద్ మాట్లాడుతూ.. అర్నబ్ తుఫాన్ కాకినాడను తాకే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. తీవ్ర తుఫాన్‌గా మారే అవకాశం ఉందని.. దీనిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. 6 తుఫాన్ కేంద్రాలు ఉన్నాయని.. ఈరోజు ఉదయానికి సైక్లోన్ సెల్టర్స్‌కు తీర ప్రాంత ప్రజలను తరలించనున్నట్లు చెప్పారు. మత్యాకారులను కూడా అప్రమత్తం చేశామన్నారు.మత్స్యకారులను వేటకు వెళ్లొద్దని చెప్పామని.. వాళ్లు కూడా సహకరిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తుఫాన్ తీరం దాటే సమయంలో 100 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని దాని పై కూడా అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలను అప్రమత్తం చేశామన్నారు. జిల్లా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని.. 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయన్నారు. కంట్రోల్ రూం నంబర్లు 08842356801, 9849903879కు సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన ప్రయాణాలు చేయవద్దని, అత్యవసరమైన నీరు, ఆహారం, టార్చ్‌లైట్‌లను ముందసగానే చేసుకోవాలని సూచించారు. తుఫాన్ నేపథ్యంలో రేపు, ఎల్లుండి స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించినట్లు కలెక్టర్ ఎం.హరిందర ప్రసాద్ పేర్కొన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కోనసీమ జిల్లా కలెక్టర్అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో కోనసీమ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్.మహేష్ కుమార్ సూచించారు. తుఫాన్ పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ శాఖ సూచనలు పాటించాలన్నారు. మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించాలన్నారు.



## వాళ్లే గెలిపించారు.. ఓడిపోయి ఉంటే ఏం జరిగేదంటే..?




: క్రైస్ట్ చర్చ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టి20 మ్యాచ్ క్రికెట్ అభిమానులను చివరి వరకు ఉత్కంఠగా చూసేలా చేసింది. నువ్వా నేనా అన్నట్లుగా సాగిన ఈ పోరులో టీమిండియా 4 వికెట్ల తేడాతో సంచలన విజయాన్ని అందుకుంది. ఒక దశలో ఓటమి తప్పదనుకున్న చోట, యువ ఆటగాళ్లైన తెలుగు తేజాలు నితీష్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మ అద్భుతమైన పోరాట పటిమతో మెరిశారు.నితీష్ కుమార్ రెడ్డి 26 పరుగులు చేయగా, తిలక్ వర్మ 51 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. ఆఖరి ఐదు ఓవర్లలో ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్ కలిసి ఏకంగా 68 పరుగులు సాధించి భారత జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో భారత్ 2-0 తేడాతో ముందంజ వేసింది. వీరితో పాటు నమన్ ధీర్ కూడా అద్భుతంగా ఆడాడని, మిడిల్ ఓవర్లలో స్కోర్ బోర్డును తగ్గకుండా చూసుకుని గెలుపులో కీలక పాత్ర పోషించాడని కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ప్రశంసించారు.ఈ మ్యాచ్ టీమిండియా ఆడిన 300వ టి20 మ్యాచ్ కావడం విశేషం. ఈ అరుదైన మైలురాయి మ్యాచ్‌లో విజయం సాధించడంపై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మ్యాచ్ ముగిసిన తర్వాత ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఉత్కంఠభరిత పోరులో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. "మా జట్టులో ప్రతి ఒక్క ఆటగాడికి ఒంటి చేత్తో మ్యాచ్‌ను గెలిపించే సత్తా ఉంది. ఈ మ్యాచ్‌లో మరోసారి అది నిజమని నిరూపించారు" అని శ్రేయస్ పేర్కొన్నారు.ఒకే ఓవర్‌లో వరుసగా రెండు వికెట్లు కోల్పోవడంతో మ్యాచ్ తమ చేతుల్లోంచి చేజారిపోతుందేమో అని అనిపించిందని అయ్యర్ వెల్లడించారు. అయితే, "తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి అద్భుతమైన పోరాట పటిమను కనపరిచారు. ఓడిపోయే మ్యాచ్‌ను మా వైపు తిప్పుకొని అద్భుతంగా గెలిపించారు" అని ఆయన కొనియాడారు. 300వ టి20 మ్యాచ్‌లో విజయం సాధించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, ఒకవేళ ఓడిపోయి ఉంటే కాస్త నిరాశ కలిగి ఉండేదని శ్రేయస్ అయ్యర్ అభిప్రాయపడ్డారు.ఈ విజయం జట్టుకు మంచి బూస్ట్‌ను ఇచ్చిందని శ్రేయస్ అన్నారు. "ఈ మ్యాచ్ గెలవడంతో మాకు మంచి బూస్ట్ లభించింది. తర్వాత మ్యాచ్‌లో ఎటువంటి టెన్షన్ లేకుండానే గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకుంటామనే భరోసా వచ్చింది. ఒకవేళ ఓడింటే పెద్ద సమస్యగా మారేది" అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చారు. అలాగే, ఈ మ్యాచ్‌లో నమన్ ధీర్ మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడని, అతడు అద్భుతమైన ఆల్ రౌండర్ అని, బ్యాట్‌తో పాటు బంతితోను రాణించగలడని, ఫీల్డింగ్‌లోనూ యాక్టివ్‌గా ఉంటాడని, ఖచ్చితంగా జట్టుకు ఎక్స్ ఫ్యాక్టర్

## మీకు తెలియకుండా బ్యాంక్ అకౌంట్లో డబ్బులు కట్ అయ్యాయా..?




భారత స్టాక్ మార్కెట్‌లో కొన్ని కంపెనీల షేర్లు దీర్ఘకాలంలో అద్భుతమైన రాబడులను అందిస్తూ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. అలాంటి కంపెనీల్లో ఒకటి. కండోమ్‌లు, ఇతర నిరోధక ఉత్పత్తులను తయారు చేసే ఈ కంపెనీ షేరు గత పదేళ్లలో సుమారు 14,057 శాతం రాబడిని అందించినట్లు నివేదికలు చెబుతున్నాయి. దీంతో ఈ స్టాక్ మరోసారి మార్కెట్‌లో చర్చనీయాంశంగా మారింది.
కుపిడ్ లిమిటెడ్ అంటే ఏమిటి?కుపిడ్ లిమిటెడ్ భారతదేశానికి చెందిన ఒక తయారీ సంస్థ. ఈ కంపెనీ పురుషుల కండోమ్‌లు, మహిళల కండోమ్‌లు, నీటి ఆధారిత లూబ్రికెంట్ జెల్లీ, వైద్య పరీక్షలకు ఉపయోగించే ×ఎణ కిట్లను తయారు చేస్తుంది. కంపెనీకి స్వంత పరిశోధన, అభివృద్ధి కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలోనూ తన ఉత్పత్తులను విక్రయిస్తోంది.పదేళ్లలో 14,057 శాతం రాబడి.. ఎంత పెరిగింది?కుపిడ్ లిమిటెడ్ షేరు పదేళ్ల కాలంలో సుమారు 14,057 శాతం రాబడిని అందించింది. అంటే, షేరు ధరలో వచ్చిన పెరుగుదల దీర్ఘకాలిక ఇన్వెస్టర్లకు గణనీయమైన లాభాలను అందించింది. అయితే, ఈ రాబడి గత పనితీరుకు సంబంధించినది మాత్రమే. భవిష్యత్తులోనూ ఇదే స్థాయిలో లాభాలు వస్తాయని హామీ లేదు.కుపిడ్ లిమిటెడ్ షేరు బీఎస్‌ఈలో సుమారు 3 శాతం పెరిగి రూ.368 స్థాయిలో కొత్త గరిష్ఠాన్ని తాకింది.కాలవ్యవధి నివేదించిన షేరు పెరుగుదల, రాబడి
ఒక నెలలో సుమారు 28%, ఆరు నెలల్లో 289% కంటే ఎక్కువ, అదే ఒక సంవత్సరంలో 650% కంటే ఎక్కువ, రెండు సంవత్సరాలలో సుమారు 2,121%, మూడు సంవత్సరాలలో సుమారు 8,605%, ఐదు సంవత్సరాలలో సుమారు 15,301% శాతం పెరుగుదల నమోదైనట్లు కంపెనీ నివేదికలు చెబుతున్నాయి. కండోమ్‌లు, ఇతర వ్యక్తిగత ఆరోగ్య ఉత్పత్తులను తయారు చేసే కుపిడ్ లిమిటెడ్ షేరు గత పదేళ్లలో అందించిన భారీ రాబడితో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించింది. అయితే, గతంలో వచ్చిన లాభాలు భవిష్యత్తులోనూ వస్తాయని చెప్పలేం. పెట్టుబడి పెట్టే ముందు పూర్తి వివరాలను పరిశీలించి, అవసరమైతే ఆర్థిక సలహాదారుని సంప్రదించాలి.బోనస్ షేర్లను ఎప్పుడు, ఎక్కడ ఇచ్చారు?
ఈ కంపెనీ తన వాటాదారులను చాలా సంతోషపెట్టింది. ఈ కంపెనీ మార్చి 2026లో ఒక షేరుకు 4 (1:4) బోనస్ షేర్లను ఇచ్చింది. అంతకుముందు, 2024లో 1:1 నిష్పత్తిలో, 2018లో 5:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇచ్చారు.

# టీమిండియా ఎఫెక్ట్.. న్యూజిలాండ్ సంచలన నిర్ణయం..!



టీమిండియాతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల ౨20 సిరీస్‌లో న్యూజిలాండ్ జట్టు వరుస ఎదురుదెబ్బలు ఎదుర్కొంటుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలై సిరీస్‌లో 0-2తో వెనుకబడిన కివీస్, మిగిలిన మ్యాచ్‌ల కోసం తమ పేస్ బౌలింగ్ విభాగంలో గణనీయమైన మార్పులు చేసుకుంది. బిజీ అంతర్జాతీయ షెడ్యూలు, ఆటగాళ్ల పని భారాన్ని దృష్టిలో ఉంచుకొని పలువురు స్టార్ ఫాస్ట్ బౌలర్లకు విశ్రాంతినిచ్చి, యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని న్యూజిలాండ్ బోర్డు నిర్ణయించింది.ఈ మార్పుల ప్రకారం, స్టార్ పేసర్ లాకీ ఫెర్గుసన్‌కు వెల్లింగ్టన్‌లో జరిగే మూడో ౨20 మ్యాచ్‌కు విశ్రాంతినిచ్చారు. అలాగే, మరో ప్రధాన పేసర్ మ్యాట్ హెన్రీ చివరి మూడు ౨20 మ్యాచ్‌లకు దూరంగా ఉండనున్నాడు. రాబోయే వన్డే సిరీస్‌లకు సన్నద్ధం కావడానికి అతనికి విశ్రాంతి కల్పించినట్లు జట్టు యాజమాన్యం పేర్కొంది.వారి స్థానంలో, తొలి రెండు ౨20 మ్యాచ్‌లకు దూరమైన కైల్ జేమ్సన్ మూడో మ్యాచ్ కోసం వెల్లింగ్టన్‌లో జట్టుతో కలవనున్నాడు. అలాగే, బ్లేయర్ టిక్నర్ కూడా న్యూజిలాండ్ జట్టులోకి వచ్చాడు. ఇక, నాలుగు, ఐదవ మ్యాచ్‌ల కోసం యువ ఆటగాడు జోష్ క్లార్క్సన్‌ను జట్టులోకి తీసుకుంది న్యూజిలాండ్ బోర్డు. ఈ మార్పులను న్యూజిలాండ్ ప్రధాన కోచ్ రాబర్ట్ వాల్టర్ అధికారికంగా వెల్లడించారు.మూడవ ౨20 మ్యాచ్ ఈ నెల 27వ తేదీన వెల్లింగ్టన్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్ ఇరు జట్లకు ఎంతో కీలకం. ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలిస్తే సిరీస్‌ను వశం చేసుకుంటుంది. సిరీస్ కోల్పోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో న్యూజిలాండ్ ఈ మ్యాచ్ తప్పక గెలవాల్సిన పరిస్థితుల్లో ఈ మార్పులు చోటు చేసుకున్నాయి.

# గోల్డ్ లవర్స్‌కి పెద్ద ఊరట.. మళ్లీ దిగొచ్చిన ధరలు



దీపావళి పండుగ వస్తున్న వేళ బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి భారీ ఊరట కలిగింది. దీపావళికి మరో కొద్ది రోజులు మాత్రమే సమయం ఉంది. అంతేకాక పెళ్లిళ్ల సీజన్ కూడా మొదలుకానున్న క్రమంలో చాలామంది పసిడి కొనేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ తరుణంలో పసిడి ధరలు పడిపోతుండటం ఊరట కలిగించే పరిణామంగా చెప్పవచ్చు. అమెరికా ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ నవంబర్‌లో జరగనున్న తమ సమీక్ష సమావేశంలో వడ్డీ రేట్లను మరోసారి పెంచే ఛాన్స్ ఉందనే అంచనాలు వెలవడుతున్నాయి. దీంతో పాటు అంతర్జాతీయంగా పెరుగుతున్న ముడి చమురు ధరలు, డాలర్ విలువ పెరుగుతుండటం బంగారం ధరల పతనానికి కారణమవుతోంది. అక్టోబర్ 26న సోమవారం ధరలు స్వల్పంగా పడిపోయాయి. వివిధ ప్రధాన నగరాల్లో ధరలు ఎలా ఉన్నాయనేది చూద్దాం.బంగారం ధరలు ఇలా..-హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,570 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,30,690గా ట్రేడవుతోంది.-విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,42,570గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,30,690 పలుకుతోంది.-దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన మేలిమి బంగారం ధర రూ.1,42,720గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,30,840కు లభిస్తోంది.-చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,570గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,30,690 వద్ద ట్రేడవుతోంది.-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,570గా ఉండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,30,690 వద్ద ట్రేడవుతోంది.
-ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,570 వద్ద ట్రేడవుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,30,690గా ఉంది.
వెండి రేట్లు తెలుగు రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయంటే..?-బెంగళూరులో కేజీ సిల్వర్ ధర రూ.2,19,900 వద్ద కొనసాగుతోండగా.. నిన్న ఈ రేటు రూ.2.20 లక్షల వద్ద స్థిరపడింది.-చెన్నైలో కేజీ వెండి ధర రూ.2,19,900 వద్ద కొనసాగుతోంది.-హైదరాబాద్‌లో కిలో సిల్వర్ రేటు రూ.2,19,900గా ఉంది.-దేశ రాజధాని ఢిల్లీలో కేజీ వెండి రూ.2,19,900 వద్ద కొనసాగుతోంది

## ఒంటి చేత్తో కళ్లు చెదిరే క్యాచ్.. అరంగేట్రంలోనే అదరగొట్టిన బౌలర్..!




ఇంగ్లండ్‌తో ట్రై సిరీస్ వన్డేలో పాకిస్థాన్ యువ పేసర్ రాజవుల్లా అద్భుతమైన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. నసీమ్ షా మ్యాచ్‌కు ముందు గాయపడటంతో చివరి నిమిషంలో తుది జట్టులో చోటు దక్కించుకున్న రాజవుల్లా, బంతితో పాటు ఫీల్డింగ్‌లోనూ తన సత్తా చూపించాడు.ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో విల్ జాక్స్, బెన్ డకెట్ కలిసి పాకిస్థాన్ బౌలర్లపై ఒత్తిడి పెంచుతున్నారు. ఆరో వికెట్‌కు జాక్స్, డకెట్ కలిసి 30 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో ఇంగ్లండ్ పరిస్థితి మెరుగుపడుతోంది. ఈ సమయంలోరాజవుల్లాను తిరిగి బౌలింగ్‌కు తీసుకురావడం పాకిస్థాన్‌కు కలిసొచ్చింది.రాజవుల్లా వేసిన బంతి మిడిల్, లెగ్ స్టంప్‌ల వైపు మంచి లెంగ్త్‌లో వచ్చింది. జాక్స్ దాన్ని ఫ్లిక్ చేసే ప్రయత్నంలో బ్యాట్ ముఖాన్ని ముందుగానే మూసేశాడు. దీంతో బంతి బ్యాట్ అంచును తాకి రాజవుల్లా ఎడమవైపు దూసుకెళ్లింది.ఈ వికెట్ రాజవుల్లా వన్డే కెరీర్‌లో తొలి వికెట్ కావడం మరో ప్రత్యేకత. జాక్స్‌ను అవు చేసిన తర్వాత కూడా అతడు ఆగలేదు. లియామ్ డాసన్‌ను కూడా పెవిలియన్‌కు పంపి ఇంగ్లండ్‌పై పాకిస్థాన్ ఒత్తిడిని పెంచాడు.అంతర్జాతీయ స్థాయిలో రాజవుల్లా ఎదుగుదల..కొన్ని నెలల క్రితం వరకు పెద్దగా పరిచయం లేని రాజవుల్లా, తన వేగంతో వేగంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. అతడి బౌలింగ్ వేగం, యాక్షన్‌ను పాకిస్థాన్ దిగ్గజ పేసర్ వకార్ యూనిస్‌తో పోల్చడం మొదలైన తర్వాత అతడి పేరు ఎక్కువగా వినిపించింది.ఇంగ్లండ్ పర్యటనలో బ్యాటింగ్‌లోనూ అతడు మెరుపులు చూపించాడు. బౌలర్లపై దూకుడుగా ఆడి పలు రికార్డులను నమోదు చేశాడు. అతడి ప్రతిభను గుర్తించిన పాకిస్థాన్ సెలెక్టర్లు టీ20, వన్డే జట్లలో చోటు కల్పించారు.శ్రీలంకతో టీ20 మ్యాచ్‌లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రాజవుల్లా, ఇంగ్లండ్‌తో జరిగిన ట్రై సిరీస్ మ్యాచ్‌లో వన్డేల్లోకి అడుగుపెట్టాడు. గంటకు సుమారు 145-147 కిలోమీటర్ల వేగంతో బంతులు సంధించగల సామర్థ్యం అతడికి ఉంది. ఈ వేగంతో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టగల యువ పేసర్‌గా రాజవుల్లా ఎదుగుతున్నాడు.

# ఈఎంఐలు చెల్లించేవారికి బ్యాడ్ న్యూస్.. ఆర్బీఐ మరో కీలక నిర్ణయం.




లోన్లు తీసుకున్నవారికి ఆర్బీఐ మరో షాక్ ఇవ్వనుందా..? త్వరలో ఆర్బీఐ మరోసారి వడ్డీ రేట్లను పెంచనుందా? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన ద్రవ్య విధాన పరపతి సమావేశాల్లో ఆర్బీఐ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. అయితే ఫిబ్రవరి 2027 నాటికి వడ్డీ రేట్లను మరింత పెంచే అవకాశముందనే అంచనాలు వెలువడుతున్నాయి. దీనికి కారణాలు ఏంటో చూద్దాం.వచ్చే ఏడాది 2027 ఫిబ్రవరి నాటికి ఆర్బీఐ రెపో రేటును మరో 50 బేసిస్ పాయింట్ల మేర పెంచే అవకాశముందని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ ఎమ్‌కే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అంచనా వేసింది. ఈ మేరకు తాజాగా ఒక రిపోర్ట్ విడుదల చేసింది. ఈ నివేదికలో ఆ అంశాన్ని పొందుపర్చింది. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న క్రమంలో వడ్డీ రేట్లు పెంచక తప్పని పరిస్థితి నెలకొందని నివేదికలో పేర్కొంది.ఆర్బీఐ అక్టోబర్‌లో జరిగిన సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో 5.25 శాతం నుంచి 5.50 శాతానికి వడ్డీ రేట్లు చేరుకున్నాయి. దీని వల్ల బ్యాంకులు ఇటీవల వడ్డీ రేట్లను పెంచాయి. దీంతో లోన్లు చెల్లించేవారికి నెలవారీ ఈఎంఐలు పెరిగాయి. కొత్తగా లోన్ తీసుకునేవారికి కూడా అధిక వడ్డీ రేట్లు పడుతున్నాయి. ఇది సామాన్యులపై భారాన్ని మోపుతోంది.ప్రస్తుతం దేశంలో దిగుమతి వ్యయాలు పెరగడంతో పాటు ప్రపంచ ఆర్థిక పరిణామాల క్రమంలో దేశంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచాల్సిన బాధ్యత ఆర్బీఐపై ఉంటుంది. దీంతో ద్రవ్యలోటును నియంత్రించేందుకు, ధరల స్థిరత్వాన్ని ప్రోత్సహించేందుకు రాబోయే ద్రవ్య పరపతి విధాన సమీక్షలో కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేయనుంది. ద్రవ్యల్బణాన్ని తగ్గించేందుకు కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.





## అతడు లేకపోతే నేను ఇండస్ట్రీకి వచ్చేవాడినే కాదు.. హీరో సుమన్ ఎమోషనల్ కామెంట్స్

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 80వ దశకంలో యాక్షన్, రొమాంటిక్ హీరోగా విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న నటుడు సుమన్. తనదైన గ్లామర్, కరాటే విద్యతో ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకున్న సుమన్ ఓ ఇంటర్వ్యూలో తన తొలి నాటి సినీ జ్ఞాపకాలను, ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. సినిమా ఇండస్ట్రీలోకి తన ఎంట్రీకి కారణమైన కార్ మెకానిక్ కిట్టుని సుమన్ ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపారు. కిట్టు గారి సహాయం వల్లే తాను సినీ రంగానికి పరిచయమయ్యానని అన్నారు. కిట్టు సినిమా ప్రపంచంలోనే ఉంటూ సినీ ప్రముఖులకు కార్ ట్రావెల్స్ సేవలు, స్థలాల కొనుగోళ్లలో సహాయం చేసేవారని చెప్పారు. సుమన్ కెరీర్ ప్రారంభంలో ఆయన ఎంతో తోడ్పడ్డారు. అయితే, కిట్టు చనిపోయిన తర్వాతే ఆయన ఫ్యామిలీ నేపథ్యం గురించి తెలిసిందని, సుమన్ ఎప్పుడూ ఇతరుల పర్సనల్ విషయాల్లో జోక్యం చేసుకోనని స్పష్టం చేశారు.తనకు మొదట్లో నటన, డ్యాన్స్ తెలియవని, కేవలం కరాటే బ్లాక్ బెల్ట్ ఉన్న ఏకైక అర్హతతో ఇండస్ట్రీలోకి వచ్చానని సుమన్ వెల్లడించారు. ప్రొడ్యూసర్, డైరెక్టర్ టి.ఆర్. రామన్న గారు తన కరాటే నైపుణ్యాన్ని చూసి అవకాశం ఇచ్చారని తెలిపారు. అయితే, సినిమా షూటింగ్‌లలో కెమెరాకు ఓవర్‌లాప్ చేస్తూ నిజంగా కొట్టకుండా ఫైట్ చేసే టెక్నిక్ మొదట్లో సుమన్‌కు తెలియకపోవడంతో, తొలి సినిమా ఫైట్ సీన్‌లో ఓ ఫైటర్‌కు పంచ్ గట్టిగా తగిలి రెండు మూడు పళ్లు ఎగిరిపోయాయని సరదాగా గుర్తు చేసుకున్నారు. ఉల్టాగా తానే నిజమైన ఎక్స్‌ప్రెషన్స్ కోసం ఫైటర్లను గట్టిగా కొట్టమని కోరేవాడినని, ఆ తర్వాతే రీల్ ఫైట్ మెళకువలు నేర్చుకున్నానని చెప్పారు.తెలుగులో భానుచందర్ ద్వారా తమ్మారెడ్డి భరద్వాజ పరిచయం అయ్యారని, 'ఇద్దరి కిలాడీలు' సినిమా ఆలస్యం కావడంతో రేలంగి నరసింహారావు దర్శకత్వంలో వచ్చిన 'తరంగిణి' సుమన్ తొలి తెలుగు చిత్రంగా విడుదలైందని తెలిపారు. కేవలం 18 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకున్న 'తరంగిణి' ఏకంగా ఒక సంవత్సరం పాటు థియేటర్లలో ఆడి సంచలనం సృష్టించిందని చెప్పారు. ఇక 1984 కాలంలో ఇతర యువ హీరోలతో పోలిస్తే అత్యధిక రెమ్యునరేషన్ అందుకున్నారనే ప్రచారంపై స్పందిస్తూ, తాను ఎప్పుడూ డబ్బును చూసి సినిమాలు చేయలేదని, కథ, క్యారెక్టర్ బాగుంటేనే ఒప్పుకునేవాడినని తెలిపారు. మార్కెట్ పెరిగినప్పుడు రెమ్యునరేషన్ ఆటోమేటిక్‌గా వస్తుందని సుమన్ వివరించారు.

## బిగ్‌బాస్‌తో ఓవర్ నైట్ క్రేజ్..



తెలుగు బుల్లితెరపై రియాలిటీ షోల హవా గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ముఖ్యంగా బిగ్‌బాస్ షో ద్వారా ఎంతోమంది సామాన్యులు సెలబ్రిటీలుగా మారుతుంటారు. అయితే ఈ షో అందరికీ ఒకేలా కలిసి రాదు. ఆటతీరు, మాటతీరుతో కొందరు ప్రశంసలు అందుకుంటే, మరికొందరు విమర్శలను ఎదుర్కొంటూనే భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదిస్తారు. అలాంటి జాబితాలో ముందుండే నటీమణుల్లో రతికా రోజ్ ఒకరు. బిగ్‌బాస్‌తో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతం సోషల్ మీడియాలో సందడి చేస్తుంది.
తెలంగాణలోని వికారాబాద్ జిల్లాకు చెందిన ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన రతికా రోజ్.. చిన్నతనం నుంచే నటనపై ఉన్న మక్కువతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. హైదరాబాద్‌లోని మల్లారెడ్డి కాలేజీలో బీటెక్ పూర్తి చేసిన ఆమె, మోడలింగ్ రంగంలోకి ప్రవేశించి తన ప్రతిభను నిరూపించుకుంది. ఆ తర్వాత బుల్లితెరపై కొన్ని అవకాశాలు దక్కించుకుంటూ, క్రమంగా సినిమా రంగం వైపు అడుగులు వేసింది.2020లో విడుదలైన బొమ్మ అదిరింది సినిమాతో రతిక సిల్వర్ స్క్రీన్ ప్రయాణం ప్రారంభమైంది. షకలక శంకర్ హీరోగా నటించిన ఈ చిత్రంలో ఆమె హీరోయిన్ గా నటించి ప్రేక్షకులను మెప్పించింది. ఆ తర్వాత బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా వచ్చిన 'నేను స్టూడెంట్ సర్!' చిత్రంలో లేడీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కీలకమైన రోల్ పోషించి అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమాలతో కెరీర్ సాగుతున్న తరుణంలోనే బిగ్‌బాస్ తెలుగు సీజన్ 7లో కంటెస్టెంట్‌గా ఎంట్రీ ఇచ్చి సంచలనం సృష్టించింది రతికా రోజ్. హౌస్‌లో ఆమె ఆటతీరు, తోటి కంటెస్టెంట్లతో జరిగిన వివాదాలు, ఎమోషనల్ మూమెంట్స్ తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ షో ద్వారా ఆమెకు పాపులారిటీ విపరీతంగా పెరిగినప్పటికీ, అదే స్థాయిలో విమర్శలు, ట్రోల్స్‌ను కూడా ఎదుర్కోవాల్సి వచ్చింది. ఏదేమైనా తెలుగు రాష్ట్రాల్లోని టెలివిజన్ ప్రేక్షకులకు ఈ బ్యూటీ సుపరిచితురాలైంది.బిగ్‌బాస్ తర్వాత ఆమెకు వెండితెరపై ఆశించిన స్థాయిలో అవకాశాలు తగ్గాయనే చెప్పాలి. సోషల్ మీడియాలో మాత్రం ఆమె ఎప్పుడూ ట్రెండింగ్‌లోనే ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ రకరకాల ట్రెండీ వేర్స్, మోడరన్ అండ్ గ్లామరస్ ఫొటోషూట్లతో నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఆమె షేర్ చేసే కొత్త లుక్స్ క్షణాల్లో వైరల్ అవుతుంటాయి. మరి రాబోయే రోజుల్లో రతికా రోజ్ ఎలాంటి క్రేజీ ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు వస్తుందో వేచి చూడాల్సిందే.!



## ఏం సినిమా రా నాయనా.100 కోట్లతో బాక్సాఫీస్ సెన్సేషన్.

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో పెద్ద హీరోల సినిమాలు, వందల కోట్ల భారీ బడ్జెట్ చిత్రాలు మాత్రమే రికార్డులు సృష్టిస్తాయనే అపోహను ఎప్పుడూ కొన్ని చిన్న సినిమాలు పటాపంచలు చేస్తుంటాయి. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు చిన్న సినిమా పెద్ద సినిమా అనే తేడా చూడకుండా బ్రహ్మరథం పడతారు అనడానికి కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చిన ఒక సరికొత్త చిత్రం అద్దం పడుతోంది. ఎటువంటి భారీ అంచనాలు లేకుండా, కేవలం రూ. 2.5 కోట్ల ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఈ స్థాయికి చేరుకోవడం అంత సులభంగా జరగలేదు. సినిమా నిర్మాణం సమయంలో దర్శకుడు, నిర్మాతలు పడిన కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఆర్థిక ఇబ్బందులు తారస్థాయికి చేరినప్పుడు సినిమా పూర్తి చేయడం కోసమే ఏకంగా కుటుంబ సభ్యుల ఆభరణాలను తాకట్టు పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక విడుదలకు ముందు థియేటర్లు దొరక్క, పెద్దగా ప్రమోషన్స్ చేయడానికి కూడా బడ్జెట్ లేక మేకర్స్ తీవ్ర ఇబ్బందులు పడ్డారు.
ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఈ స్థాయికి చేరుకోవడం అంత సులభంగా జరగలేదు. సినిమా నిర్మాణం సమయంలో దర్శకుడు, నిర్మాతలు పడిన కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఆర్థిక ఇబ్బందులు తారస్థాయికి చేరినప్పుడు సినిమా పూర్తి చేయడం కోసమే ఏకంగా కుటుంబ సభ్యుల ఆభరణాలను తాకట్టు పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక విడుదలకు ముందు థియేటర్లు దొరక్క, పెద్దగా ప్రమోషన్స్ చేయడానికి కూడా బడ్జెట్ లేక మేకర్స్ తీవ్ర ఇబ్బందులు పడ్డారు.తొలి రోజు కేవలం కొన్ని థియేటర్లలోనే విడుదలైన ఈ చిత్రం, ప్రేక్షకులకు రీచ్ కావడం కోసం వినూత్న రీతిలో వివాహ ఆహ్వాన పత్రికల మాదిరిగా కరపత్రాలు పంచుతూ ప్రజలను సినిమా చూడమని కోరాల్సిన దుస్థితి ఏర్పడింది. అయితే సినిమా విడుదలైన మొదటి ఆట నుంచే మౌత్ టాక్ అద్భుతంగా పనిచేసింది. ప్రేక్షకులు సినిమాకు బ్రహ్మరథం పట్టడంతో క్రమక్రంగా షోల సంఖ్య పెరుగుతూ వచ్చింది. చిన్న సినిమాగా వచ్చి ఊహించని విధంగా కలెక్షన్ల సునామీ సృష్టించిన ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ. 100 కోట్లకు పైగా ప్రపంచవ్యాప్త వసూళ్లను సాధించి అందరినీ విస్మయానికి గురిచేసింది.

## ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైన వెంకీ




త్రివిక్రమ్ మూవీ.. కొత్త రిలీజ్ డేట్ ఇదే
టాలీవుడ్‌లో విక్టరీ వెంకటేష్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమాలతో ప్రేక్షకులను అలరించడంలో ఆయనది ప్రత్యేకమైన శైలి. మరోవైపు, తనదైన మాటలు, కథాకథనం, వినోదంతో ప్రేక్షకులను ఆకట్టుకునే దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం. 47' కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ను వెంకటేష్ సోషల్ మీడియా వేదికగా అనౌన్స్ చేశారు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై మొదటి నుంచే మంచి అంచనాలు నెలకొన్నాయి. తొలుత ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న విడుదల చేయాలని మేకర్స్ భావించారు. ఆ తర్వాత అక్టోబర్ 9కు వాయిదా వేశారు. అయితే అనుకున్న సమయానికి సినిమా థియేటర్లలోకి రాకపోవడంతో అభిమానులు నిరాశకు గురయ్యారు.సినిమాకు సంబందించిన కొన్ని పనులు , టెక్నీకల్ వర్క్ సంబంధించిన అంశాల కారణంగా విడుదలను మరోసారి వాయిదా వేశారు. ఫైనల్ గా ఈ సినిమాను అక్టోబర్ 30న విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్దమైంది. వరుస వాయిదాలతో ఎదురుచూస్తున్న అభిమానులకు ఈ వార్త ఊరటనిస్తోంది. వెంకటేష్, త్రివిక్రమ్ గతంలో రచయితగా వచ్చిన సినిమాలు ప్రేక్షకులను అలరించినప్పటికీ, దర్శకుడిగా త్రివిక్రమ్‌తో వెంకటేష్ చేస్తున్న ఈ చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కుటుంబ కథలు, వినోదాత్మక సన్నివేశాలు, భావోద్వేగాలను తెరపై అద్భుతంగా చూపించడంలో వెంకటేష్‌కు మంచి పేరుంది. త్రివిక్రమ్ తనదైన సంభాషణలు, కథనంతో ఈ సినిమాను ఎలా తీర్చిదిద్దారనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

## అడియన్స్ అనుకున్నదే జరిగింది.. బిగ్ బాస్?లో డబుల్ ఎలిమినేషన్



తెలుగు బుల్లితెరపై అత్యంత ఆదరణ పొందిన రియాలిటీ షో 'బిగ్‌బాస్ తెలుగు 10' రోజురోజుకీ ఉత్కంఠభరితంగా మారుతోంది. కింగ్ నాగార్జున వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోలో ప్రతీ వారం ఊహించని మలుపులు, ట్విస్టులు ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. కాగా, 7వ వారానికి సంబంధించి బిగ్‌బాస్ హౌస్‌లో అత్యంత అనూహ్యమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. అయితే ఈ వారం ఏకంగా 'డబుల్ ఎలిమినేషన్' జరిగి నలుగురికీ పెద్ద షాక్ ఇచ్చిందని తెలుస్తోంది. ఈ వారం నామినేట్ అయినవారిలో త్రిగుణ్, సింగర్ ఝాన్సీ, రామకృష్ణ, శ్వేత, టెంపర్ వంశీ, దక్షి, శివకుమార్, నీతూ నటరాజ్ అయ్యారు. ఈ వారం జరిగిన ఓటింగ్‌లో రోహిత్, త్రిగుణ్, అమన్, రామకృష్ణ అత్యధిక ఓటింగ్‌ను సాధించి సేఫ్ జోన్‌లో నిలిచారు. అయితే చివరి స్థానాల్లో నీతూ నటరాజ్, శివకుమార్, దక్షి గుత్తికొండ నిలవడంతో ఎలిమినేషన్ కత్తి వారిపైనే వేలాడింది.అయితే ఇప్పటికే దక్షి ఎలిమినేట్ అయ్యింది. ఇందుకు సంబంధించిన ప్రోమోను సైతం మేకర్స్ రిలీజ్ చేశారు. ఇక ఇప్పుడు నెట్టింట వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈ వారం మరో ఎలిమినేషన్ ఉండనున్నట్లు తెలుస్తోంది. అయితే అడియన్స్ ఓటింగ్ కాదు.. ఈసారి హౌస్మేట్స్ నిర్ణయం ప్రకారం కంటెస్టెంట్ బయటకు రానున్నట్లు తెలుస్తోంది. వీకెండ్ ఎపిసోడ్‌లో హోస్ట్ నాగార్జున కంటెస్టెంట్ల ఆటతీరుపై, వారి ప్రవర్తనపై తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యంగా త్రిగుణ్, రోహిత్‌ల ప్రవర్తనతో పాటు షాలిని వ్యవహరించిన తీరుపై నాగ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఓ దశలో నాగార్జున హెచ్చరించిన తీరుతో షాలిని హౌస్ నుంచి బయటకు వెళ్ళిపోతానని చెప్పడం,

## ఆరోవారం ఓటింగ్‌లో దుమ్మురేపుతోన్న రోహిత్.. డేంజర్ జోన్‌లో ఆ ఇద్దరు..



బిగ్ బాస్ ఇంట్లో మూడో వారం కెప్టెన్సీ కంటెండర్ టాస్కులు ఆసక్తికరంగా సాగుతున్నాయి. కంటెస్టెంట్ల మధ్య పోటీ, గొడవలు, భావోద్వేగాలు ఒకవైపు కొనసాగుతుండగా.. మరోవైపు ఇంటి సభ్యుల ఆటతీరుపై బయట ప్రేక్షకుల్లో ఉన్న అభిప్రాయాలను బిగ్ బాస్ స్క్రీన్‌పై చూపించడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా షాలినీ, రాం ప్రసాద్, త్రిగుణ్, వర్షిణి, సుధీర్‌లపై వచ్చిన కామెంట్లు ఇంట్లో చర్చకు దారితీశాయి. కెప్టెన్సీ కంటెండర్ టాస్కుల్లో భాగంగా రెండు బజర్‌లను ముందుగా ఎవరు టచ్ చేశారనే దానిపై నరేష్, వంశీ మధ్య వివాదం తలెత్తింది. ఈ విషయాన్ని తేల్చే బాధ్యత త్రిగుణ్‌పై పడింది. మొదట నరేష్ ముందుగా బజర్ పట్టుకున్నాడని చెప్పిన త్రిగుణ్.. ఆ తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. చివరకు వంశీనే ముందుగా బజర్ టచ్ చేశాడని ప్రకటించాడు. ఒకవేళ తన నిర్ణయం తప్పయితే దానికి తానే బాధ్యత వహించి పనిష్మెంట్ తీసుకుంటానని త్రిగుణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది.
మరో టాస్క్‌లో వంశీ, ఝాన్సీ పోటీ పడగా.. ఝాన్సీ విజయం సాధించింది. దీంతో ఆమెకు కెప్టెన్సీ కంటెండర్‌గా నిలిచే అవకాశం రావడంతో పాటు ఫ్యామిలీ ఫోటోను పొందే ఛాన్స్ కూడా దక్కింది. అయితే తనకు లభించిన ఆప్షన్స్‌లో నరేష్‌కు సంబంధించిన లెటర్‌ను ఎంచుకున్న ఝాన్సీ.. దాన్ని ముక్కలు చేయడంతో నరేష్‌కు టెన్షన్ మొదలైంది. తర్వాత కంటెస్టెంట్లకు కాస్త రిలీఫ్ ఇచ్చేలా గార్డెన్ ఏరియాలోకి బిగ్ బాస్ భారీగా ఫుడ్ పంపించాడు. ఇంటి సభ్యులంతా కలిసి ఫుడ్‌ను ఎంజాయ్ చేశారు. కానీ ఆ ఆనందం

This newspaper/periodical is published by DEVARAPALLI VENKATAHANUMARADDY from H.No. 2-2-13/1, KALASI BASTHI, YELLANDU, BHADRADRI KOTHAGUDEM, TELANGANA-507123 on behalf of MOHAMMAD KHASIM, Edited by JUBAIR AHMAD MOHAMMAD and printed by MOHAMMAD KHASIM at PARAHUSHAR PUBLICATION PRINTERS GRAPHICS, SRINAGARCOLONY, MAHABUBABAD, TELANGANA 506101, RNI [PRGIJ NO TELTEL/2022/82022Cell: 9059519829